

ఏపీకి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు..
వివరించిన కేంద్రమంత్రి పెమ్మసాని


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక




'కేసీఆర్ కాదు..తెలంగాణకు
అసలైన జాతిపితను నేనే'


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 03  సంచిక : 354  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజిలు : 08,  సోమవారం 09-02-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## భారత్-అమెరికా ఒప్పందంతో రైతులకు మేలు



- గోధుమ, బియ్యం, పప్పుధాన్యాలపై సుంకాల తగ్గింపు లేదని స్పష్టం
- ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు మంచి అవకాశం
- ఈ ఒప్పందం రైతు భద్రత, ఆహార భద్రతకు నిదర్శనమని వ్యాఖ్య
- భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశంలోని రైతులకు సంపూర్ణ భద్రత కల్పిస్తుందని బీజేపీ నేత, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశంలోని రైతులకు మిగతా 2లో

### అబద్ధాన్ని సృష్టించి.. దానికి రెక్కలు

## కట్టి మరీ దుష్ప్రచారం చేశారు

**తప్పు ఎవరు చేశారు? పాపం ఎవరు చేశారు?**

వరుసగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ గూండాలు చేస్తున్న దాడులను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.

చిప్ సరిగ్గా లేకనే తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రచారం చేశారు.



వరుసగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ గూండాలు చేస్తున్న దాడులను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. అక్కడ(గుంటూరులో) అంబటి రాంబాబు మిగతా 2లో

### కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం,

## ఎంపిక చేసుకునేది కాదు

**కులాలను కలపడమే జనసేన సిద్ధాంతం**

అనకాపల్లి, వైజాగ్ సౌత్ సీట్ల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్న ఎమ్మెల్సీ

కాపులకు వైసీపీ చేసిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్న

అంబటిని ఐకాన్‌గా చూపడం వల్లే వైసీపీ నష్టపోయిందని విమర్శ



జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు, వైసీపీ నేతలపై, ముఖ్యంగా ఆ పార్టీలోని కాపు నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు మిగతా 2లో

## బెదిరింపులు కాదు. అభివృద్ధిపై చర్చకు రండి



- ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన
- సూపర్ సిక్స్ విజయవంతం
- "కడపలో క్లీన్ స్వీప్ మా లక్ష్యం"

రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వేగవంతమైన అభివృద్ధి దిశగా పాలన సాగుతున్న తరుణంలో వైసీపీ నాయకులు బెదిరింపులు కాదని, అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మిగతా 2లో

హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుంది

ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోంది

దేశంలోనే ఏఐ హబ్‌గా విశాఖపట్నం గుర్తింపు పొందుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆయన విజయవాడ చేరుకున్నారు.

రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నిధులు సమకూరుస్తోందని వివరించారు.

వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా 25 సంవత్సరాలకు నిర్దేశించుకున్న శక్తిమంతమైన రోడ్‌మ్యాపతో ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని చెప్పారు.

సామాన్యులపై భారం తగ్గించేందుకు 17 రకాల క్యాన్సర్ మందులు, 7 రకాల అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులపై పన్నులు రద్దు చేశారని పేర్కొన్నారు.

దేశ చరిత్రలో మొదటిసారిగా కేంద్ర బడ్జెట్‌లో మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నిమ్హాన్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు.

### క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..


## ఇది చారిత్రక ఘట్టం

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన**

**ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజు**

**క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుంది**

**డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతుంది**




దేశంలోనే ఏఐ హబ్‌గా విశాఖపట్నం గుర్తింపు పొందుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కలార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు శనివారం ఆయన విజయవాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలోనూ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవనాలకు సీఎం చంద్రబాబుతో కలసి శంకుస్థాపన మిగతా 2లో

## "నామ్ నరేందర్... కామ్ సరెండర్"

అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య

అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ

సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన

ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్



ప్రధాని మోడీ తీరు 'నామ్ నరేందర్.. కాం సరెండర్' అమెరికా చేతిలో ప్రధాని కీలుబొమ్మ అని ఏపీ కాంగ్రెస్ స్టేట్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు.ఆదివారం ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికాతో జరిగింది గ్రేట్ డీల్ కాదని, ఇండియాకు బ్లాక్ డీల్ అని పేర్కొన్నారు. దేశ రైతాంగానికి, మిగతా 2లో

## హిందువుల్లో 4 రకాలు ఉన్నారు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు.

100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు.



భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. 100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ అనేది మిగతా 2లో

## యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తాం

గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకువస్తుందని వెల్లడి

యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని అమెరికా హామీ ఇచ్చిందని వెల్లడి

దాదాపు నాలుగు సంవత్సరాలుగా జరుగుతోన్న యుద్ధం ముగింపునకు ఒప్పందం కుదుర్చుకోవడానికి ఉక్రెయిన్, రష్యా దేశాలకు మిగతా 2లో




## ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉంది



- రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- ఆదివారం తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమల వికాసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన..కూటమి ప్రభుత్వంలో పదవుల కేటాయింపులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

ఐటీ విప్లవం హైదరాబాద్‌దైతే.. క్వాంటం విప్లవం అమరావతిదే: మంత్రి నారా లోకేష్

అమరావతిలో క్వాంటం వ్యాలీకి సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ భూమిపూజ

క్వాంటం వ్యాలీతో రానున్న హై క్వాలిటీ ఉద్యోగాలను వివరించిన లోకేశ్

ఐబీఎం, టీసీఎస్ సహా 14 దిగ్గజ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాలు

భారత క్వాంటం విప్లవానికి అమరావతి నాయకత్వం వహిస్తుందన్న లోకేశ్

టెక్నాలజీలో భారత్ భవిష్యత్ నాయకత్వానికి ఇది పునాది అన్న లోకేశ్

సీఎం ముందుచూపు అద్భుతం అని కితాబు

ఇతరులు ఇంకా ఆలోచనల వద్దే ఉంటే, సీఎం ఆచరణలో పెడుతున్నారని వ్యాఖ్యలు

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరం ఐటీ విప్లవానికి చిరునామాగా నిలిస్తే.. రాబోయే రోజుల్లో నవ్యాంధ్ర రాజధాని అమరావతి ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' కేంద్ర బిందువుగా మారుతుందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

### ఇది ఒక భవనానికి పునాది కాదు...


## భవిష్యత్తుకు పునాది

**చాట్ జీపీటీతో మొదలైన ప్రయాణం..**

**ప్రపంచంలోనే టాప్-3 'క్వాంటం వ్యాలీ'**

**కేంద్రానికి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్‌కు ధన్యవాదాలు**

**టాప్-3లో ఉండటమే మా లక్ష్యం: నారా లోకేశ్**




నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరం ఐటీ విప్లవానికి చిరునామాగా నిలిస్తే.. రాబోయే రోజుల్లో నవ్యాంధ్ర రాజధాని అమరావతి ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' కేంద్ర బిందువుగా మిగతా 2లో

## 'సోమిరెడ్డి.. విజిలెన్స్ విచారణకు సిద్ధమా?'



- జిల్లాలో ఇరిగేషన్ శాఖ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు.
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతుల పేరిట, రైతులను అడ్డం పెట్టుకుని దొంగ బిల్లులు పెట్టుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మిగతా 2లో

అఖండ భూమి

సోమవారం 09-02-2026

# హిందువుల్లో 4 రకాలు ఉన్నారు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

నామవాచకం కాదని, భారతదేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణం అని వ్యాఖ్యానించారు. భారత్ లోని ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశానికి చెందినవాళ్లే అని చెప్పారు. భారతదేశంలో నాలుగు రకాల హిందువులు ఉన్నారని అన్నారు. మొదటిరకంలో మేం హిందువులం అని గర్వంగా చెప్పండని ప్రకటించేవారు, రెండో రకంలో మేం హిందువులం అయితే గర్వపడడానికి ఏం ఉంది అని అడిగేవాళ్లు, మూడోరకంలో మృదువుగా ఉండేవాళ్లు.. వీళ్లు అడిగితేనే హిందువులం అని చెబుతారు.నాలుగోరకం వాళ్లు హిందువులం అని మర్చిపోయనవాళ్లు లేదా మర్చిపోయేలా చేయబడ్డ వాళ్లు అని అన్నారు. ఇంకా ఎక్కువ మందిని తాము హిందువులం అని మర్చిపోయేలా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. హిందుత్వాన్ని స్వీకరించాలంటే తమ విశ్వాసం, భాష, మతపరమైన ఆచారాలను వదులుకోవాల్సిన అవసరం లేదన్నారు. హిందుత్వం మీ భద్రతకు హామీ ఇస్తుందన్నారు. ఒక వ్యక్తి విశ్వాసం, ఆహారపు అలవాట్లు మరియు భాష బిన్నంగా ఉండొచ్చని కానీ మనమంతా ఒకే సమాజం, ఒకే సంస్కృతి, ఒకే దేశం అని అన్నారు. దీన్నే హిందుత్వం అని పిలుస్తామని, దీన్నే భారతీయత అని పిలవచ్చన్నారు.

## యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తాం

జూన్ నెలాఖరు వరకు అమెరికా గడువు ఇచ్చిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. అమెరికా విధించిన గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే దానిని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.“ఈ వేసవి ప్రారంభం నాటికి యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కచ్చితమైన షెడ్యూల్ కావాలని అమెరికన్లు అడిగారు. దీని ప్రకారం వారు ఇరు దేశాలపై ఒత్తిడి తీసుకు వచ్చే అవకాశం ఉంది” అని జెలెన్స్కీ కీలక ప్రకటన చేశారు.రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య దాదాపు నాలుగేళ్లుగా యుద్ధం జరుగుతోంది. యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు చర్చలు జరిపారు. అబుదాబీ వేదికగా జరిగిన రెండో విడత చర్చల్లో అమెరికా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ట్రంప్ ప్రభుత్వం ముందుకు వచ్చింది.

## భారత్-అమెరికా ఒప్పందంతో రైతులకు మేలు

సంపూర్ణ భద్రత కల్పిస్తుందని బీజేపీ నేత, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఈ ఒప్పందం ద్వారా రైతు ప్రయోజనాలను కాపాడుతూనే, వ్యవసాయ ఎగుమతులకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆమె తెలిపారు.ఈ ఒప్పందం ప్రకారం గోధుమ, బియ్యం, మక్కజొన్న, పప్పుధాన్యాలు వంటి ప్రధాన పంటలపై ఎలాంటి సుంకాల తగ్గింపులు లేదా కోటాలు లేవని పురందేశ్వరి స్పష్టం చేశారు. కాబూలీ శనగ, పచ్చి బఠాణీ వంటి వాటితో పాటు నారింజ, చిలగడదుంప వంటి ఉద్యాన పంటల రైతుల ప్రయోజనాలకు కూడా పూర్తి రక్షణ లభిస్తుందని ఆమె వివరించారు. దీనివల్ల లక్షలాది మంది రైతులకు ఆదాయ భరోసా కొనసాగుతుందని చెప్పారు.మరోవైపు, ఈ ఒప్పందం ద్వారా భారత్‌లో తయారైన ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తులు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో సులభంగా ప్రవేశం లభిస్తుందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఇది దేశీయ ఎగుమతులకు ఊతమిచ్చి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దృఢమైన నాయకత్వం వల్లే రైతు భద్రత, ఆహార భద్రత, ఆర్థిక ప్రగతి సాధ్యమవుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉంది

ఆదివారం తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమల వికాసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన..కూటమి ప్రభుత్వంలో పదవుల కేటాయింపులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. 1983లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో గజ్జల మల్లారెడ్డి .. ప్రభుత్వ పాలన కమ్మగా ఉందని చెప్పాడని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో పరిస్థితి అలానే ఉందని, కమ్మగా ఉంది అంటే అర్థం ఏంటో అందరికీ అర్థమయ్యే ఉంటుందన్నారు. ప్రభుత్వం కోసం గట్టిగా పనిచేసి కష్టపడేవారికి పదవులు దక్కాలని, కమ్మతో పాటు అన్ని కులాల వారికి సమాన న్యాయం చేయాలన్నారు. కూటమిలో బీజేపీ లేకపోతే రాష్ట్రంలో టీడీపీ, జనసేన లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాబట్టి కూటమిలో బీజేపీనే ప్రధానమని, ఆ తర్వాతే టీడీపీ, జనసేన వాళ్లుంటారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని కోరారు.తిరుమల లడ్డూ కల్తీ అంశంపై కూడా ఆయన స్పందించారు. దొంగలు దొరికిపోయి జంతుకొవ్వు లేదని చెప్తున్నారని దుయ్యబట్టారు. జంతుకొవ్వు కంటే వైసీపీ వాళ్లకే కొవ్వెక్కువగా ఉందని, ముందు వాళ్ల కొవ్వును కరిగించాలని అప్పుడే కూటమి బాగుపడుతుందన్నారు.

## బెదిరింపులు కాదు. అభివృద్ధిపై చర్చకు రండి

బెదిరింపులు, హింసాత్మక వ్యాఖ్యలు చేయడం బదులుగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. కడప టీడీపీ కార్యాలయంలో శనివారం కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డితో పాటు 42 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.మంత్రి సవిత మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాతే బడుగు, బలహీన వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం దక్కిందన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారన్నారు.. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీలో కష్టపడ్డవారికి గుర్తింపు లభిస్తోందని, యువతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, “సూపర్ సిక్స్” పథకాలు విజయవంతమయ్యాయని తెలిపారు.

## ‘సోమిరెడ్డి.. విజిలెన్స్ విచారణకు సిద్ధమా?’

నెల్లూరు: జిల్లాలో ఇరిగేషన్ శాఖ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతుల పేరిట, రైతులను అడ్డం పెట్టుకుని దొంగ బిల్లులు పెట్టుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశానని, కానీ ఎక్కడా స్పందన లేదన్నారు. మళ్లీ ఇంకోసారి రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాస్తాన్నన్నారు. ‘సోమిరెడ్డికి సవాలు విసురుతున్నా.. విజిలెన్స్ విచారణకు సిద్ధమా?, రైట్ ఇన్ఫర్మేషన్ కింద వివరాలు అడిగితే సరైన సమాచారం ఇవ్వడం లేదు. ఇరిగేషన్ లో జరుగుతున్న అక్రమాల్ పై మాట్లాడితే మాపై దాడులు చేస్తున్నారు. గంగాధర్ అనే ఉద్యోగి అక్రమంగా రైతులు నుండి ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకున్నారు.. ఈ ఉద్యోగిపై చర్యలు తీసుకోకుండా కొన్ని రోజులు తప్పించి మళ్ళీ ఇప్పుడు తీసుకు వచ్చారు. గంగాధర్ కొడుకు ఆయన కుటుంబ సభ్యుల ఖాతాల్లో అక్రమంగా డబ్బులు జమ చేసినట్టు పూర్తి ఆధారాలు వున్నా విచారణ లేదు, చర్యలు లేవు. విజిలెన్స్ విచారణ కానీ ఇతర అధికారులు కానీ అవినీతి చేస్తున్న వారి పై చర్యలు శూన్యం. ఒకప్పుడు సోమిరెడ్డి ఆర్ట్ ఆఫ్ కరెప్షన్.. ఇప్పుడు కింగ్ ఆఫ్ కరెప్షన్ గా మారాడు’ అంటూ ధ్వజమెత్తారు కాకాణి.

## ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం వెనుక కేటీఆర్ హస్తం

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం ఘటన చుట్టూ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. అత్యంత కీలకమైన కేసులకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్ ఆధారాలు ఉండే ల్యాబ్ లో మంటలు చెలరేగడం పట్ల విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.ఈ ప్రమాదం వెనుక ఆధారాలను కప్పిపుచ్చే ప్రయత్నం ఏమైనా ఉందా అంటూ అనుమానాలు వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తాజాగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డ కౌంటర్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ కుటుంబం విచారణ ఎదుర్కొంటుందని అందువల్ల ఫోరెన్సిక్ ల్యాబ్ వెనుక కుట్ర ఉంటే అది కేటీఆర్ వైపు నుంచే ఉంటుందని ఆరోపించారు. కేటీఆర్ తన స్థాయిని దిగజార్చుకున్నారని దుయ్యబట్టారు.

## ఏపీకి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు.. వివరించిన కేంద్రమంత్రి పెమ్మసాని

కేంద్ర బడ్జెట్ 2026లో ఏపీకి కేటాయించిన నిధుల గురించి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరణ ఇచ్చారు. విశాఖ కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఆయన కేంద్రబడ్జెట్ ను విశ్లేషించారు.రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీకి బడ్జెట్ లో రూ.40 వేల కోట్లను కేటాయించినట్లు చెప్పారు. అలాగే ఖనిజాల వెలికితీత, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. కేంద్ర బడ్జెట్ ద్వారా ఏపీకి లబ్ధి చేకూరుతుందన్నారు. ఏపీలోని రైల్వే ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించడంతో పాటు.. రాష్ట్రం మీదుగా హైస్పీడ్ రైల్వేలైన్ వస్తుందన్నారు. నరేగా ద్వారా రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల నిధులను తీసుకొచ్చామని తెలిపారు.

## ‘కేసీఆర్ కాదు..తెలంగాణకు అసలైన జాతిపితను నేనే’

తెలంగాణ జాతిపిత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కాదని, తానే అసలైన జాతిపిత అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నల్గొండ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోమటిరెడ్డి ‘సాక్షి’తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ జాతిపిత కాదు.జాతిపిట్ట. అసలైన జాతిపితను నేనే. తెలంగాణ కోసం మంత్రి పదవి త్యాగం చేశా. అసెంబ్లీకి రాని కేసీఆర్ జీతం తీసుకోవద్దు. ఇప్పటి వరకు కేసీఆర్ తీసుకున్న జీతం వెంటనే వెనక్కి ఇవ్వాలి’అని డిమాండ్ చేశారు.

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం.. ఇది చారిత్రక ఘట్టం

చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నిధులు సమకూరుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా 25 సంవత్సరాలకు నిర్దేశించుకున్న శక్తిమంతమైన రోడ్‌మ్ష?ృపతో ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని చెప్పారు. సామాన్యులపై భారం తగ్గించేందుకు 17 రకాల క్యాన్సర్ మందులు, 7 రకాల అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులపై పన్నులు రద్దు చేశారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగా కేంద్ర బడ్జెట్‌లో మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నిమ్హాన్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు. బయో-టెక్నాలజీ రంగానికి రూ.10వేల కోట్లు కేటాయించడం దేశంలో మరో పారిశ్రామిక విప్లవానికి నాంది కానుందన్నారు. కాగా, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ప్రస్తుతం బీటెక్ కోర్సులు అందిస్తున్న వర్సిటీలు త్వరలోనే ఎంటెక్ కోర్సులు కూడా ప్రారంభిస్తాయని జితేంద్ర సింగ్ ప్రకటించారు. ‘సాధారణంగా మనమంతా ఇవ్వాల్టి రోజున జీవిస్తూ, రేపటి కోసం ఆలోచిస్తాం.కానీ సీఎం చంద్రబాబు రేపటి కోసం జీవిస్తూ, ఎల్లుండి కోసం ఆలోచిస్తారు. విశాఖను డీప్-సీ రీసెర్చ్ కేంద్రంగా మార్చేలా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రకటించారు. ఆ కార్యాచరణను త్వరితగతిన అమలు చేస్తాం. భారత్‌ను సాంకేతికంగా అత్యున్నతంగా మారుస్తాం’ అని కేంద్ర మంత్రి తెలిపారు. నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను ప్రారంభించామని, దీనికోసం రూ.6 వేల కోట్లు కేటాయించామని వివరించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ కంప్యూటర్లతో పాటు నిపుణులను కూడా తయారు చేస్తుందని ప్రకటించారు. రక్షణ, ఆరోగ్యం, ఆర్థికం... తదితర రంగాల్లో వేగవంతమైన పరిశోధనలు, ఆవిష్కరణలతో పాటు క్యూబిట్ నుంచి క్రయోజెనిక్స్ సహా వేర్వేరు అధునాతన సాంకేతికాంశాలకు ఈ హబ్ కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. ఇక్కడి నుంచి ప్రపంచవ్యాప్తంగా సేవలు అందుతాయన్నారు. పవిత్ర అమరావతి రాజధాని నుంచి భారత క్వాంటం కంప్యూటింగ్ ప్రయాణం ప్రారంభించడం వికసిత్ భారత్‌లో కీలకమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. అంతకుముందు విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కేంద్ర బడ్జెట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.“ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం” అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే ‘క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, “1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం” అని ఉద్వేగంగా ప్రసంగించారు. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు.

# ఇది ఒక భవనానికి పునాది కాదు... భవిష్యత్తుకు పునాది

మారుతుందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ‘క్వాంటం టెక్నాలజీస్ హబ్’ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.క్వాంటం టెక్నాలజీపై తనకున్న ఆసక్తిని పంచుకుంటూ లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. ‘క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో తెలుసుకోవడానికి నేను మొదట చాట్ జీపీటీ సహాయం తీసుకున్నాను. కానీ, అప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి చర్చిస్తున్నారు. సాంకేతికత అందుబాటులోకి రాకముందే దాని అవసరాన్ని గుర్తించగల అద్భుతమైన విజన్ ఆయన సొంతం’అని కొనియాడారు.అమరావతి కేవలం ఒక పరిపాలనా నగరం మాత్రమే కాదని, ఇది ఇన్నోవేషన్, కమ్యూనికేషన్లకు కేరాఫ్ అడ్రస్ అని లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ మూడు క్వాంటం వ్యాలీలలో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఒక ‘స్టార్టప్ స్టేట్’ అని, అభివృద్ధి కోసం ఎంతో ఆకలితో (ఎబఅస్త్రటీఎ టశీతీ ప్రతీశీష్ట్ర) ఉన్నామని, అందుకే వేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సెమీకండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అమరావతిని ‘క్వాంటం వ్యాలీ’గా మార్చాలనే వినూత్న ఆలోచనను పంచుకున్న ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటికి ధన్యవాదాలు తెలియజేశారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన చరిత్ర చంద్రబాబుది అయితే.. నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీతో గ్లోబల్ మ్యాప్‌లో నిలబెట్టే బాధ్యతను తాము తీసుకున్నామని లోకేష్ వివరించారు.అమరావతి క్వాంటమ్ వ్యాలీ టాప్-3లో ఉండటమే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ క్వాంటం వ్యాలీతో యువతికి భారీగా ఉద్యోగాలు వస్తాయన్నారు. క్వాంటం వ్యాలీతో రాష్ట్రంలో చాలా మార్పులు వస్తాయని లోకేశ్ తెలిపారు. ఇండియా ఐటీ రెవెల్యూషన్‌కు హైదరాబాద్ కారణమని, క్వాంటం రెవెల్యూషన్‌కు అమరావతి కారణమవుతుందని మంత్రి లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ ఎలాంటి ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలను సృష్టించబోతోందో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా క్వాంటం ఇంజనీర్లు, అడ్వాన్స్‌డ్ ఏఐ నిపుణులు, కంప్యూటింగ్ స్పెషలిస్టులు, చిప్ డిజైనర్లు, క్రయోజెనిక్స్ ఎక్స్‌పర్టులు, ఆర్ఎఫ్ ఇంజనీర్లతో పాటు డీప్ టెక్ పరిశోధకులకు భారీ స్థాయిలో అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. శనివారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూమిపూజ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా యువతకు కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాదని, అవి ‘ఫ్యూచర్ ప్రూఫ్’ ఉద్యోగాలని ఆయన నొక్కి చెప్పారు.అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగానే పరిమితం కాదని, ఇది సైన్స్, కంప్యూటేషన్, ఇన్నోవేషన్ రాజధానిగా రూపాంతరం చెందబోతోందని లోకేశ్ ప్రకటించారు. “మన యువత అత్యాధునిక సాంకేతికతను కేవలం ఉపయోగించే వారుగా కాకుండా, దానిని సృష్టించే నిర్మాతలుగా మారాలన్నదే మా లక్ష్యం. క్వాంటం, డీప్ టెక్, ఏఐ వంటివి అమరావతి కొత్త గుర్తింపును నిర్వచిస్తాయి. ఇది ప్రపంచ స్థాయి ప్రతిభను ఆకర్షించే నగరంగా, అత్యాధునిక టెక్నాలజీని ప్రపంచానికి ఎగుమతి చేసే కేంద్రంగా మారుతుంది” అని ఆయన పేర్కొన్నారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో భాగంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్‌డటీ వంటి 14 ప్రఖ్యాత సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు (వీశీఖ) కుదుర్చుకున్నాయని వెల్లడించారు. ఇండస్ట్రీ, అకాడెమియా, స్టార్టప్‌ల భాగస్వామ్యంతో తదుపరి సాంకేతిక శకానికి ఏపీ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

# అబద్ధాన్ని సృష్టించి.. దానికి రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం చేశారు

ఇంట్లోకి చొరబడి విధ్వంసం.. ఇక్కడ జోగి రమేష్( విజయవాడ, ఇబ్రహీంపట్నం) ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ మండిపడ్డారు వైఎస్ జగన్. జోగి రమేష్ ఇంట్లో దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన వైఎస్ జగన్.. ఆపై కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం,వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. ‘అంబటి రాంబాబు ఇంట్లో కొనసాగించిన జంగిల్ రాజ్ పరంపరను జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ధ్వజమెత్తారు. ‘గుంటూరులో అంబటి రాంబాబు అన్న ఇంటిని.. ఇక్కడ జోగి రమేష్ అన్న ఇంటిని ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డారు.. విధ్వంసం సృష్టించారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. పక్కనున్న అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను.. జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారు. అసత్య ప్రచారం చేస్తున్న మీ చిప్ సరి చేసుకోమన్నందుకే జోగిరమేష్‌పై దాడి చేశారు. చిప్ సరిగ్గా లేకనే తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రచారం చేశారు. చిప్ సరిగ్గా లేకనే సీబీఐ రిపోర్టుపై అసత్య ప్రచారం చేశారు’ అంటూ వైఎస్ జగన్ విమర్శించారు.చంద్రబాబు అబద్ధాలను సీబీఐయే తేటతెల్లం చేసింది. తిరుమల లడ్డూలో ఎటువంటి కల్తీ జరగలేదని సీబీఐ స్పష్టం చేసింది. ?జంతువుల కొవ్వు కానీ, గొడ్డు మాంసం కానీ ఎటువంటి పంది కొవ్వు కలపలేదని సీబీఐ రిపోర్ట్‌లో పేర్కొంది. శ్రీ వెంకటేశ్వరస్వామిని అగౌరపరిచిన, అవమానపరిచిన వ్యక్తి చంద్రబాబు. ఒక అబద్ధాన్ని సృష్టించి.. దానికి రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు అంటూ విష ప్రచారం చేశారు. చంద్రబాబు నిస్సిగ్గుగా అబద్ధాలు ఆడుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా, చంద్రబాబు హయాంలో సేకరించిన నమూలను కేంద్ర సంస్థలైన ఎన్డీడీబీకి, ఎన్డీఆర్ఐకి పంపింది. ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పాయి. సీబీఐ ఇంకొకటి కూడా చెప్పింది. టీటీడీ చైర్మన్‌లుగా పని చేసిన తమ నేతలు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలు సమయంలో ఎటువంటి తప్పు జరగలేదని సీబీఐ క్లీన్‌చిట్ కూడా ఇచ్చింది. సీబీఐ ఇచ్చిన చార్జ్‌షీట్‌లో.. పేజ్ నం 62లో వాళ్లు మెన్షన్ చేసింది ఏమిటంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జూలైలో టీటీడీ వాళ్లు నాలుగు ట్యాంకర్లు రిజెక్ట్ చేశారు. అవే ట్యాంకర్లను దొడ్డిదారిని మళ్లీ టీటీడీకి రప్పించి, వాటినే వాడారని సీబీఐ చెప్పింది. మరి ఇప్పుడు పాపం చేసింది ఎవరు అనేది ప్రశ్నిస్తున్న చంద్రబాబుని. కూటమి నేతల్ని కూడా ప్రశ్నిస్తున్న తప్పు ఎవరు చేశారు? పాపం ఎవరు చేశారు? అని, జంతువుల కొవ్వు ఉందని గొడ్డుమాంసం ఉందని ఏ ల్యాబ్ రిపోర్ట్‌లు చెప్పాయి. ఎవరూ చెప్పలేదు. అది చంద్రబాబు సృష్టి. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబే సృష్టించారు’ అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అబద్ధాన్ని స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు సృష్టిస్తే.. దానికి ఆయన తనయుడు లోకేష్, పవన్ కళ్యాణ్‌లు వంత పాడారు. వీరికి ఎల్లో మీడియానే ఈ విషయాన్ని పదే పదే విష ప్రచారం చేశాయి. దుష్ప్రచారం చేసి దాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారు. ఆ దుష్ప్రచారం తప్పు అని చెప్పినప్పుడు.. చంద్రబాబు ఏం చేయాలి. క్షమించమని లెంపలు వేసుకోవాలి. తప్పుడు ప్రచారం చేశారు కాబట్టి వారి చిప్‌లు బాగు చేయమని గుడుల్లోకి పూజలు చేయడం తప్పా?, సీబీఐ క్లీన్‌చిట్ ఇచ్చినప్పుడు.. తప్పుడు ఫ్లెక్సీలు కట్టి దుష్ప్రచారం మొదలుపెట్టారు. దాన్ని నిలదీస్తే.. ఈ అరాచకం మొదలుపెట్టారు. ఈ జంగిల్ రాజ్ పరిపాలన ఆరంభించారు’ అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.దీన్ని ప్రశ్నించే వారిపై ఎటాక్ చేశారు. అంబటి రాంబాబు ఇంటిపై ఆపై జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేశారు. రమేష్ ఇంటిపై పెట్రోల్, యాసిడ్‌లతో దాడులు చేశారు. ఓ పెద్దాయన(జోగి రమేష్ తండ్రి) ఇంట్లో ఉన్నప్పుడు ఇలా చేయడం హత్యాయత్నం కాదా? అని అడుగుతున్నా. ఆశ. ఫతుల్లా, సుబ్బారావులు కలిసి పెట్రోల్ బాంబులతో జోగి రమేష్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. వీరంతా టీడీపీ నేతలే అనడానికి ఇవే రుజువులు అంటూ కొన్ని క్లిప్పింగ్స్ చూపించారు వైఎస్ జగన్. ఆశ కూతురు పెళ్లికి చంద్రబాబు వెళ్లడం, ఫతుల్లాకి లోకేష్‌కి సన్నిహిత సంబంధాలను వైఎస్ జగన్ మీడియా సాక్షిగా చూపించారు.

# కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

కాలం చెల్లిందని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూనే, వైసీపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ఆయన పలు సూటి ప్రశ్నలు సంధించారు.ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, “మన దేశంలో కులం అనేది ఒక సామాజిక వాస్తవికత. ఎవరు ఏ కులంలో పుడతారో, దాన్ని ఎప్పటికీ మార్చుకోలేం. కుల రహిత సమాజం అనేది ఒక ఉన్నతమైన ఆశయమే అయినా, రాజకీయాల్లో వాస్తవ పరిస్థితులను అంగీకరించాలి. అందుకే పవన్ కల్యాణ్ గారు ‘కులాలను కలిపే ఆలోచనా విధానాన్ని’ జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటిగా చేర్చారు. సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న కులాలు, అల్పసంఖ్యాక కులాలను ప్రోత్సహించి పెద్దన్న పాత్ర పోషించాలి,” అని అన్నారు. ఇందుకు ఉదాహరణగా, 40 శాతం కాపు జనాభా ఉన్న అనకాపల్లి స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన కొనతాల రామకృష్ణకు కేటాయించామని, అక్కడ కాపులు, గౌరలు కలిసి పనిచేసి ఆ సీటును గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, విశాఖ సౌత్‌లో బీసీ యాదవ వర్గానికి చెందిన వంశీకృష్ణ యాదవ్‌కు టికెట్ ఇవ్వగా, రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలిచారని, ఇది తమ సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమని నాగబాబు స్పష్టం చేశారు.వైసీపీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ, “నిజం మాట్లాడితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం వైసీపీ నేతలకు ఉంది. వారు నోరు విప్పితే అబద్ధాలు, బూతులు తప్ప మరేమీ రావు. తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ కాపు కులాన్ని కించపరిచే అంబటి రాంబాబు వంటి వారిని, వంగవీటి రంగా గారి ఫొటో పక్కన పెట్టి కాపు కుల ఐకాన్‌గా చూపాలని చూశారు. మీ ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది” అని దుయ్యబట్టారు.ఈ క్రమంలో వైసీపీ కాపు నేతలను ఉద్దేశించి నాగబాబు పలు ప్రశ్నలు లేవనెత్తారు. “గ్రేటర్ రాయలసీమలోని 6 జిల్లాల్లో 20 శాతం బలిజ, కాపులు ఉన్నా ఒక్క ఎంపీ సీటు, 74 అసెంబ్లీ సీట్లలో పర్చూరు తప్ప ఒక్క సీటూ ఎందుకు ఇవ్వలేదు? దీనిపై అంబటి, పేర్ని నాని వంటి వారు జగన్‌ను ఎప్పుడైనా ప్రశ్నించారా? తరతరాలుగా బలిజలు గెలుస్తున్న రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టినప్పుడు మీరెక్కడ ఉన్నారు?” అని నిలదీశారు. వంగవీటి రంగా గారిపై వైసీపీది కపట ప్రేమ అని, ఆయన కుమారుడు రాధాను పార్టీ నుంచి పంపించి, రంగా గారిని దూషించిన గౌతం రెడ్డికి పదవి కట్టబెట్టారని ఆరోపించారు. ‘కాపు నేస్తం’ పథకానికి వైఎస్సార్ పేరు పెట్టినప్పుడు, కాపు కులంలో పుట్టిన మహానుభావుల పేర్లు పెట్టాలని మీ నాయకుడిని ఎప్పుడైనా అడిగారా? అని ప్రశ్నించారు. “ఇది జెన్?జి తరం. మీరు ఇంకా రాజనాల కాలం నాటి కుల రాజకీయాలు చేస్తే, ఈ 11 సీట్లు కూడా మిగలవు. ఆలోచించుకోండి” అని నాగబాబు హితవు పలికారు.ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్ అయ్యారు.ఆదివారం సదాశివరావుపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ప్రచారం ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి కూడా ముఖ్యమంత్రికి చెత్త సేకరణ కూడా చేతగాని దద్దమ్మ అని మండిపడ్డారు. రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారులకి వస్తుందని, అప్పుడు సదాశివపేటకు స్పెషల్ ప్యాకేజీ తెచ్చి మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉంటే సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అడ్రస్ ఎవరికి తెలియదని, కానీ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇల్లు ఆటో వాడిని అడిగినా కూడా చూపిస్తాడని అన్నారు. అన్నం పెట్టిన కేసీఆర్ కావాలా.. హామీల పేరుతో జనాలకు ‘సున్నం’ పెట్టిన రేవంత్ రెడ్డి కావాలా? అని ఆయన ప్రశ్నించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు 5 ఎకరాల చొప్పున స్మశాన వాటికలు ఇచ్చింది బీఆర్ఎస్ అనేది ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. రెండున్నరేళ్లలో ఒక్కో అవ్వతాతకు కాంగ్రెస్ రూ. 52,000 బాకీ పడిందనీ, ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిన ఒక్క మంచి పని ఉంటే చెప్పండి అని అడిగారు.బస్సు తప్ప మిగతాదంతా తుస్సు, భార్యకు ఫ్రీ టికెట్ అని, భర్తకు డబల్ రేట్లు బాధడం చాలా బాధాకరమన్నారు. కేసీఆర్ రూ. 2000 పెన్షన్ ఇస్తే, రేవంత్ రెడ్డి రూ. 4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడనీ, ఆ డబ్బులు ఇచ్చాకే ఓట్లు అడిగే హక్కు మీకు వారికి ఉంటుందన్నారు. ఆడపిల్ల పెళ్లికి కేసీఆర్ లక్ష ఇస్తే.. తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఒక్కరికైనా ఇచ్చాడా అని ప్రశ్నించారు.

# నామ్ నరేందర్.. కాం సరెండర్

పరిశ్రమల రంగానికి బ్లాక్ డే.. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్ కి తలొగ్గి దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడం దారుణమని మండిపడ్డారు. ఈ డీల్ దేశ భవిష్యత్ కే పొంచి ఉన్న ప్రమాదం అని హెచ్చరించారు. సున్నా సుంకాలతో భారత మార్కెట్‌ను అమెరికా ఉత్పత్తులు శాసించాయంటే స్వదేశీ ఉత్పత్తులకు ఇది మరణశాసనమేనని చెప్పుకొచ్చారు.మోడీ చేసిన బ్లాక్ డీల్ మన రూపాయి భవితవ్యాన్ని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఇండియా ఎగుమతులపై అమెరికా సుంకాలు 18 శాతం తగ్గిస్తే, ఆ దేశ దిగుమతులపై మోడీ సుంకాలు సున్నా చేయడం ఏంటి ? అని ప్రశ్నించారు. మన దేశ ఉత్పత్తులపై మొన్నటిదాకా అమెరికా వేసిన పన్నులు కేవలం 5 శాతం లోపే నని పేర్కొన్నారు. 5 నుంచి 50 శాతం పన్నులు పెంచి, అందులో 18 శాతానికి కుదిస్తే ఇండియాకు ప్రయోజనం ఎలా అవుతుంది? మన దేశానికి భారీ లాభం ఎలా చేకూరింది ? సుంకాలు తగ్గింపుతో భారత్ కి దక్కే ప్రయోజనం కంటే.. సున్నా సుంకాలతో అమెరికాకు మాత్రం 100 శాతం లాభం.. అని తెలిపారు. ఇండియా రైతులకు ఉరి పెట్టి, అమెరికా వ్యవసాయానికి మోడీ గ్రేట్ డీల్ ఇచ్చారని ఆరోపించారు. ట్రంప్ కోసం మేక్ ఇన్ ఇండియా స్లోగన్ కి మోడీ తిలోదకాలు ఇచ్చారని, రష్యా క్రూడ్ ఆయిల్ తీసుకున్నారంటే మళ్ళీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా అంటున్నారంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా ? ట్రంప్ పెట్టిన భయానికి మోడీ బయటపడ్డారంటే సాగిలపడ్డట్లు అనిపించుకోదా ? అని ప్రశ్నించారు.‘ఇరుదేశాల మధ్య సమతూకంగా చేసుకొనేవి వాణిజ్య ఒప్పందాలు. ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసే వాటిని ఒప్పందాలు ఎలా అంటారు ? అమెరికా ప్రయోజనాల కోసం 75 ఏళ్ల వాణిజ్య ఒప్పందాల చరిత్రను మోడీ తుంగలో తొక్కారు. 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా.. మోడీకి అమెరికా ప్రయోజనాలే మిన్న. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సొమ్మును అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్ర ఇది. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. మోడీ వెంటనే సరెండర్ అగ్రిమెంట్‌ను బయటపెట్టాలి. సున్నా సుంకాలు విధించే రెండు మూడు వస్తువుల గురించి చెప్పడం కాదు.. అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, విధించే పన్నుల వివరాలు వెంటనే బయటపెట్టాలి.’ అని షర్మిల ట్వీట్‌లో పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ‘గ్రేట్ డీల్’ కాదని, భారతదేశానికి ఇదొక ‘బ్లాక్ డీల్’ అని అభివర్ణించారు. ప్రధాని మోదీ తీరు ‘నామ్ నరేందర్.. కామ్ సరెండర్’ (పేరు: నరేందర్... వృత్తి: లొంగిపోవడం) అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి, ప్రధాని మోదీ దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా తాకట్టు పెట్టారని, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్లను వారికి అప్పగించడం, మన స్వదేశీ పరిశ్రమలకు, రైతాంగానికి మరణశాసనం రాయడమేనని షర్మిల దుయ్యబట్టారు.

అఖండ భూమి
సోమవారం 09-02-2026

# కొండవీడు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడంలో ప్రత్తిపాటి అభినవ అణిపోతారెడ్డిగా నిలిచారు: కందుల దుర్గేశ్

కొండవీడు ఉత్సవాల నిర్వహణను ముఖ్యమంత్రికి తెలియచేస్తాను

ఈ ప్రాంత అభివృద్ధికోసం గతంలో ప్రత్తిపాటి ప్రభుత్వానికి అందజేసిన రూ.110 కోట్ల డీపీఆర్ ను కేంద్రానికి పంపించాం

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీనెయ్యి వినియోగాన్ని సుబ్బారెడ్డి, వైసీపీనేతలే అంగీకరించారు

కొండవీడు అభివృద్ధికి సహకరిస్తామన్న మంత్రి దుర్గేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు : ప్రత్తిపాటి

కొండవీడు అభివృద్ధి కోసం రూ.110కోట్లతో తయారుచేసిన డీపీఆర్ కు త్వరగా ఆమోదం లభించేలా చూడాలని మంత్రిని కోరుతున్నా

కోటప్పకొండ ఉత్సవాలనూ జయప్రదం చేయండి : చదలవాడ అరవిందబాబు

ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో కొండవీడు అభివృద్ధి : కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా

**చిలకలూరిపేట ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషి వల్లే రాష్ట్రంలో ఈ 18 నెలల్లో అనేక ఉత్సవాలు నిర్వహించామని, ప్రజల జీవితాల్లో కూడా ఉత్సవ వాతావరణ కనిపిస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేశ్ తెలియచేశారు. ఈ తరహా ఉత్సవాలు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతాయన్నారు. ఆదివారం ఆయన కొండవీడు ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరై, కొండపైన..దిగువన ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికాశుక్లా, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావుతో కలిసి వీక్షించారు. అనంతరం కొండపైన ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

కల్తీ నెయ్యి వినియోగాన్ని వైవీ సుబ్బారెడ్డే అంగీకరించారు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి వినియోగించింది అసలు నెయ్యే కాదని ల్యాబ్ రిపోర్టులు ధృవీకరించాయని, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలోనే ఈ మహాపాపం జరిగిందని దుర్గేశ్ తెలిపారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని సాక్షాత్తూ వైవీ.సుబ్బారెడ్డే అంగీకరించారన్నారు. అదే విధంగా గతంలో అయోధ్యకు పంపిన శ్రీవారి లడ్డూలు విషయాన్ని ప్రస్తావిస్తూ వారే కల్తీ నెయ్యిపై నోరుజారారన్నారు. అయోధ్యకు పంపిన లడ్డూలు వేరే చోట నుంచి తెప్పించామని, వాటితయారీలో కల్తీ జరగలేదని చెప్పడం ద్వారా తిరుమల లడ్డూప్రసాదంలో కల్తీ జరిగినట్టు వారు పరోక్షంగా ఒప్పుకున్నారని దుర్గేశ్ అభిప్రాయపడ్డారు. వైసీపీ నేతల మాటల్లో పొంతన లేదని, రూ.319లకు నాణ్యమైన ఆవునెయ్యి ఎక్కడి నుంచి లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. భోలే బాబా డెయిరీ కేంద్రంగానే ప్రత్యేక శ్రద్ధతో కల్తీనెయ్యి తయారుచేయించారని దుర్గేశ్ స్పష్టంచేశారు.

### కొండవీడు ఉత్సవాల నిర్వహణ.. విశిష్టతను ముఖ్యమంత్రికి తెలియచేస్తాను..

ఘనమైన చారిత్రక నేపథ్యమున్న కొండవీడు ప్రాంత ప్రాశస్త్యాన్ని తెలియచేసేలా రెండురోజులు కొండవీడు ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు దుర్గేశ్ తెలిపారు. వర్షపు నీటి నిల్వకోసం కొండపై మూడు చెరువులు నిర్మించడం, అవి నిండిన తర్వాత ఆ నీరు కిందకు వెళ్లేలా చేపట్టిన నిర్మాణ శైలి ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు. రాష్ట్రంలోని కళా, సాంస్కృతిక వైభవ పునరుద్ధరణతో పాటు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు విశేషంగా కృషి చేస్తున్నారని దుర్గేశ్ కొనియాడారు. రాష్ట్రంలో నిర్వహించే ఉత్సవాలకు ప్రజలు లక్షలాది సంఖ్యలో తరలిరావడానికి కారణం కూటమిప్రభుత్వంపై వారికున్న నమ్మకమే అని ఆయన తెలిపారు. ఏటా కొండవీడు ఉత్సవాలు నిర్వహించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ ఉత్సవాల క్యాలెండర్ లో వాటికి ప్రాచుర్యం కల్పిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### కొండవీడు ఖ్యాతి విశ్వవ్యాప్తంలో ప్రత్తిపాటి అభినవ అణిపోతారెడ్డిని తలపిస్తున్నారు

చరిత్ర ప్రకారం నాడు రెడ్డిరాజు అణిపోతారెడ్డి కొండవీడుకోట నిర్మాణంతో ఖ్యాతి గడిస్తే, నేడు ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తూ, కొండవీడు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడంలో అభినవ అణిపోతా రెడ్డిగా ప్రత్తిపాటి పుల్లారావు నిలిచారని దుర్గేశ్ కొనియాడారు. ఆయన సంకల్పం సామాన్యమైంది కాదన్న దుర్గేశ్.. ఈ తరహా ఉత్సవాలు, ప్రజలు మెచ్చేలా మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం ఎంతో శ్రమతో కూడిందన్నారు. ఘాట్ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయానన్నారు. ఎవరైతే అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తారో అలాంటి నాయకులే చరిత్రలో, ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని దుర్గేశ్ స్పష్టంచేశారు.

### డీపీఆర్ ను కేంద్రప్రభుత్వానికి పంపాం...

కొండవీడు ప్రాంత అభివృద్ధికోసం గతంలోనే మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక డీపీఆర్ తయారు చేశారని, దానిని పర్యాటక శాఖ పరిశీలించి, నిన్ననే కేంద్ర ప్రభుత్వానికి పంపించామని దుర్గేశ్ చెప్పారు. కొండవీడు విశిష్టత దృష్ట్యా, ఆ డీపీఆర్ కు త్వరలోనే ఆమోదం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ 18 నెలల్లో సుమారు రూ.30వేలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని, అదేవిధంగా కొండవీడు కోట అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.100 కోట్లు ఇస్తానని గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి ముందుకురావడం నిజంగా చాలా గొప్పవిషయమని దుర్గేశ్ పేర్కొన్నారు.

### మంత్రి దుర్గేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు : ప్రత్తిపాటి

కొండవీడు అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, కొండపై ఉన్న లక్ష్మీ నరసింహస్వామి, వేంకటేశ్వరస్వామి దేవాలయాల అభివృద్ధి, శివాలయం నిర్మాణానికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సభాముఖంగా హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. నేడు పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్ మరో శుభవార్త చెప్పారని, కొండవీడు ప్రాంత అభివృద్ధి నిమిత్తం తయారుచేసిన 110 కోట్ల డీపీఆర్ ను కేంద్రప్రభుత్వానికి పంపినట్టు తెలియచేశారన్నారు. డీపీఆర్ కు త్వరగా ఆమోదం లభించేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తిచేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. కొండవీడు కోట చారిత్రక సంస్కృతిని, వైభవాన్ని కాపాడేందుకు తనవంతు చేయూత ఎల్లప్పుడూ











అందిస్తానని దుర్గేశ్ చెప్పారన్నారు. నిబద్ధత కలిగిన మంత్రి కందుల దుర్గేశ్ అని, ఆయన సహకారంతో త్వరలోనే కొండవీడులో 30 కాటేజెస్ నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. అటవీశాఖ పరిధిలో కొండవీడు కోట ఉన్నందున, దీని అభివృద్ధికోసం అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఏకకాలంలో సమన్వయంతో పనిచేయాలని ప్రత్తిపాటి కోరారు. కొండవీడును ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, అమరావతిలోనే బెస్ట్ టెంపుల్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రకటించారన్నారు. కొండపైన అభివృద్ధికి పర్యాటక శాఖ తరుపున తగిన సహాయ సహకారాలు అందిస్తామని సభాముఖంగా తెలియచేసిన మంత్రి కందుల దుర్గేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కోటప్పకొండ తిరునాళ్లను కూడా కనివినీ ఎరుగని విధంగా విజయవంతం చేద్దామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

### కోటప్పకొండ ఉత్సవాలనూ జయప్రదం చేయండి : చదలవాడ

కోటప్పకొండ ఉత్సవాలు 15వ తేదీన నిర్వహిస్తున్నామని, వాటిని కూడాప్రజలు విజయవంతం చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబు కోరారు. కోటప్పకొండ ఉత్సవాలకు తప్పకుండా రావాలని ఆయన ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ ను సభాముఖంగా ఆహ్వానించారు. త్వరలో జరిగే కోటప్పకొండ ఉత్సవాలకు 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశామని, అలానే 30 నుంచి 40వరకు భారీస్థాయిలో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తారని అరవిందబాబు తెలిపారు. కొండవీడుచరిత్ర ఘనతను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియచేయాలన్నారు.

### ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో కొండవీడు అభివృద్ధి : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాలి

2019 తర్వాత, ఇన్నేళ్లకు మరలా కొండవీడు ఉత్సవాలు నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారని, మూడు వారాల్లోనే అన్ని ఏర్పాట్లు చేసి, ప్రభుత్వ సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేశామని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కొండవీడు కోటపై ఉన్న నిర్మాణాలు వీక్షించడానికే ప్రత్యేకంగా హెలీ రైడ్ ఏర్పాటు చేశామని, ఉత్సవాల అనంతరం కూడా పర్యాటకులు కొండపై విడిదిచేసే ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె చెప్పారు. అందులో భాగంగా తొలుత టెంట్లు ఏర్పాటుచేయాలని నిర్ణయించామన్నారు. కొండవీడుపై పర్యాటకుల కోసం సౌకర్యాలు కల్పించేందుకు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని కూడా ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. పర్యాటకుల వసతికోసం వచ్చే ఉత్సవాల నాటికి కొండపైన తొలుత 30 గదులు నిర్మించాలని నిర్ణయించినట్టు కలెక్టర్ తెలియచేశారు. రాత్రి పూట ప్రశాంతంగా, ఆహ్లాదంగా గడిపేందుకు కొండవీడు ఎంతో బాగుంటుందని, ఈ ప్రదేశాన్ని భవిష్యత్ లో వెడ్డింగ్ డెస్టినేషన్ గా మార్చే ప్రయత్నాలు ఇప్పటినుంచే ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. నేటి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని తలదన్నేలా కొండవీడు నిర్మాణ శైలి ఉందని, దానియొక్క విశిష్టతను విద్యార్థులు, యువత తప్పకుండా తెలుసుకోవాలని ఆమె సూచించారు.

### మంత్రి ..ఎమ్మెల్యేలు.. కలెక్టర్ బోట్ షికారు : నిర్వాహకులకు అభినందనలు

రెండో రోజు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి, అరవిందబాబు, జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా లను అధికార యంత్రాంగం ఘన స్వాగతంతో ఆహ్వానం పలికింది. కొండపైకి వెళ్లిన అనంతరం మంత్రి , ఎమ్మెల్యేలు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఉద్యానవన శాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక పుష్ప, ఫలాకృతిని పరిశీలించారు. శాండ్ ఆర్ట్ ను పరిశీలించి నిర్వాహకుల్ని అభినందించారు. అనంతరం ఫుడ్ కోర్టును పరిశీలించి, ఆహారపదార్థాల నాణ్యత ఎలా ఉందని పర్యాటకుల్నిఅడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన మంత్రి, ఎమ్మెల్యేలు వారిని ముద్దుచేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు కొండపైన చెరువులో ఉల్లాసంగా బోటింగ్ షికారు చేశారు.

## మహమ్మారి గంజాయి జోలికి వెళ్లి నాశనం కావొద్దు

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ఎస్సై శ్రీనివాసరావు





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** జీవితాలను విచ్ఛిన్నం చేసే గంజాయి వంటి వాటి జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ ముంప ఎస్సై శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. కొయ్యూరులో ప్రతి వారం జరిగే వారపు సంతలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజనులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా అన్ని రికార్డులతో పాటు హెల్మెట్లు ధరించి ప్రయాణించాలని తెలియజేశారు. అలాగే మహిళామూర్తులపై జరిగే నేరాలు నివారణకు ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులతో సహకరించాలని తెలిపారు ముఖ్యంగా గిరిజన ప్రాంతం భద్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు. సంఘ వ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడకూడదని అలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని జైళ్ళకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. గిరిజన ప్రాంతంలో నాటు సారాను అరికట్టేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని తెలియజేశారు.

## మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్నా ఒక్క అవకాశమీ ఇవ్వండి






**బెల్లంపల్లి ఫిబ్రవరి 08(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఈనెల 11 న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 21వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి గా షేక్ సాబీర,దుర్గా రాజేష్ లు ఆదివారం వార్డ్ ప్రచారంలో భాగంగా వార్డు లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ తమ కప్పు సాసర్ గుర్తుకు పై ఓటువేసీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి సాబీర రాజేష్ లు మాట్లాడుతూ... మన 21వ వార్డు సమస్యలపై ముందుంటానని,వార్డ్ లో ఉన్న వృద్ధుల పెన్షన్లు అయితేనేమి,రేషన్ కార్డుల సమస్య ఐతేనేమి,నీటి సమస్య ఐతేనేమి,మరి ఏ సమస్యఐన మీకు ప్రతి ఒక్క అవసరానికి మీఇంటీ ఆడ బిడ్డగా మీకు అందుబాటులో ఉంటూ, మీకు అండదండగ తోడుంటానని ఆమె అన్నారు...

## పేరు,భూచక్రగడ్డ మొత్తం పెద్ద కలబందదుంగ శ్రీశైలం వచ్చే భక్తులని మోసం

**శ్రీశైలం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం వచ్చి పోయే భక్తులకు భూచక్రగడ్డ అంటూ కొందరు వ్యాపారాలకు తెరలేపారు ఈ గడ్డ నల్లమల ఫారెస్ట్ లోనే దొరుకుతుందని మరి ఎక్కడ దొరకదని శ్రీశైలం వచ్చే భక్తులనువ్యమరపాటు కు గురిచేసి పెద్ద కలబంద చెట్లను,నరికివాటిపై కొమ్మలు తీసివేసి ఫుడ్ కలర్ దుంగకు పోసి పేపర్ లాగా వీటిని కోసి శ్రీశైలం వచ్చి పోయే భక్తులకు 50, మరియు100 రూపాయలకు అమ్ముతున్నారు అసలు ఈ భూచక్రగడ్డ ఫారెస్ట్ లోనే దొరుకుతుందని అమ్ముకునేవారు కొనేవారికి చెప్తూ ఉంటారు, ఈ కలబంద దుంగలు అమ్ముకునేందుకు ఏ అధికారుల పర్మిషన్ ఇచ్చారు ఫుడ్ కు సంబంధించిన అధికారులు ఏం చేస్తున్నట్లు తెలపాల్సిన అవసరం ఉంది ఇది తింటే ఏమవుతుందో శ్రీశైలం వచ్చి పోయే భక్తులకు ఫుడ్ కు సంబంధించిన అధికారులు మరియు ఫారెస్ట్ అధికారులు, దిశా నిర్దేశం చేయాల్సింది పోగా వారిని ప్రోత్సహిస్తున్నట్టే కనబడుతోంది రోడ్లకుఇరువైపులా ఈ పెద్ద కలబంద గుమ్మలను పెట్టిఅమ్మడం ఇది ఎంతవరకు మంచిదో,ఫారెస్ట్ అధికారులకే తెలియాలి ఈ పెద్ద కలబంద తింటే ఏమవుతుందో కూడా శ్రీశైలం వచ్చి పోయే భక్తులకు ఫారెస్ట్ అధికారులు వైద్య శాఖ ఫుడ్ కు సంబంధించిన అధికారులు దిశా నిర్దేశం చేయాలి భక్తులకు తెలియక ఇదే భూ చక్ర గడ్డ అని పెద్ద కలబంద దుంగలను ఆప్యాయంగా తింటారు, దీనివలన అనేక అనారోగ్యాలకు కారణం అవుతున్నామని కొందరు ఈ పెద్ద కలబంద, ఫారెస్ట్ నుంచి తీసుకువచ్చి ఇలా దానిపై ఈ భూచక్రగడ్డ నల్లమల ఫారెస్ట్ లో ఎక్కడైనా పుట్టిందా ? పుట్టి ఉంటే పర్మిషన్ ఏమైనా ఫారెస్ట్ అధికారులుఈ వ్యాపారం చేసుకునే వారికి ఇచ్చారా ఇస్తే అధికారికంగా తెలియజేయాలి నల్లమల రోడ్ల పైన ప్రయాణించే వ్యక్తులకు అధికారులు తెలపాలి అంతేకాకుండా దీనిపై ఫుడ్ కలర్ ఈ కలబంద దుశీ గ పై పూసి అమ్ముతున్నారు ఫుడ్ కలర్ అసలే బ్యాన్ లో ఉంది అది ఈ దుంగ అంటించి అమ్మడం రహదారులంబడి పోయే యాత్రికులు తినడం వలన అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతారని రహదారుల వెంట పోయే



వాహనదారులు ఈ దుంగ తినవద్దని ఈ దుంగ ను తిన్నవారు అనారోగ్యాలకు గురి అవుతారని మా వంతుగా తెలపడం జరుగుతుంది,వెంటనే భూచక్రగడ్డఅని పెద్ద,కలబందను అమ్మే వారిపై అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి,,

## ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలి

దేవనకొండలో కార్మికులకు పిలుపునిచ్చిన కార్మిక సంఘాల నేతలు.




**దేవనకొండ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వివిధ కార్మిక సంఘాల కార్మికులకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వీరశేఖర్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎమ్.నరసరావు లు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం దేవనకొండలో సిఐటియు మండల కార్యదర్శి ఎమ్.అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈనెల 12వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మె 4 లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడం కార్మికుల హక్కులకు భంగం వాటిల్లుతుందని, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచాలని, భేరసారాల హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, పనిగంటలు ఎనిమిది నుండి 12 గంటలకు పెంచడం పై, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసమే సమ్మె జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. మున్సిపల్, మెడికల్, విద్యుత్తు, విద్య, ఆర్టీసీ ఇలా అనేక రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం, 108, 104, ఆరోగ్య మిత్ర, మెప్మా, ఆర్పి లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, చికెన్, మటన్ షాపుల్లో పనిచేసే కార్మికులు, వెల్డర్స్, క్వారీల్లో పనిచేసే కార్మికులు అందరికీ సమగ్ర సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తూ, పెండింగ్లో ఉన్న డి ఏ లని విడుదల చేయాలని కోరారు. ఇంకా అనేక డిమాండ్స్ తో సమ్మె కొనసాగుతుందని ఇంత ప్రాధాన్యత ఉన్నటువంటి సమ్మె జయప్రదం కోసం ప్రతి కార్మికుడు ఈ సమ్మెలో పాల్గొని కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమ తీవ్రతను తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటియుసి, సిఐటియు, యువజన , విద్యార్థి సంఘాల మండల నాయకులు యూసుఫ్, పాండు, వీరాంజి, రాజశేఖర్, నాగేంద్ర, దస్తగిరి,కృష్ణ, భాస్కర్, నరేష్, రాముడు, భాష తదితరులు పాల్గొన్నారు.


అఖండ భూమి
సోమవారం 09-02-2026

# షబ్బీర్ అలీ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై విమర్శల గర్జన గళం

బిఆర్ఎస్ అవినీతి అడ్డా.. బిజెపి విభజన రాజకీయాల క్రీడ..

చేయి' గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని 8, 12, 31, 33, 34, 35, 36, 37 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు. అబద్ధాల బిఆర్ఎస్. విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. కాళేశ్వరం వారి ఏటీఎం.. ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు చెరిగారు.పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని అన్నారు. ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది," అని షబ్బీర్ అలీ విమర్శించారు.బిజెపి - బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు అన్నారు. బిజెపి ఎమ్మెల్యే వైఖరిని





తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా అని గుర్తు చేశారు. సోనియా గాంధీ గారు ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు.మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలన్నారు.ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో నాలుగురోజులపాటు లడ్డుప్రసాద వితరణ



**శ్రీశైలం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో నాలుగురోజులపాటు భక్తులందరికీ కూడా ఉచితంగా లడ్డు ప్రసాదాలను అందజేయడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనిసవాసరావు సంయుక్తంగా తెలియజేశారు. ఫిబ్రవరి 13వ తేదీ నుంచి 16వరకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం ప్రతీ భక్తుడికి కూడా ఉచితంగా 50 గ్రాముల లడ్డు అందజేయబడుతుందన్నారు. శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే ప్రతీ భక్తుడికి లడ్డు ప్రసాదం అందాలనే భావనతో ఈ ఉచిత ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆలయ వెనుకభాగంలో ఈ లడ్డుప్రసాదవితరణ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాగా ఈ నెల 3వ తేదీన గౌరవ మంత్రుల బృందం మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రదేవదాయశాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, హోం శాఖ మంత్రి శ్రీమతి వి. అనిత, రోడ్లు భవనాల, పెట్టుబడుల శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిర్ణయించిన మేరకు గత సంవత్సరం వలనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాలను అందజేయడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. ఒక్కొక్క భక్తుడికి 50 గ్రాముల బరువుగల లడ్డ ప్రసాదం ఇవ్వడం జరుగుతుందన్నారు.

శీఘ్ర, అతిశీఘ్రదర్శన టికెట్టుదారులకు ఉచిత లడ్డు ప్రసాదం తాత్కాలికంగా నిలుపుదల : కాగా ప్రస్తుతం రూ. 500/-ల రుసుమముతో స్పర్శదర్శనం భక్తులకు రెండు లడ్డు ప్రసాదాలు, రూ. 150/-లతో కూడిన శీఘ్రదర్శనం భక్తులకు ఒకలడ్డు ప్రసాదం ఉచితంగా అందజేయడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. అయితే ఈ బ్రహ్మోత్సవాలలో ఎప్పటి వలనే శీఘ్రదర్శనం టికెట్టు రూ. 200/-లు, అతిశీఘ్రదర్శనం రూ. 500/-లుగాను మార్పు చేయడం జరిగిందన్నారు. భక్తులరద్దీ కారణంగా 30 కౌంటర్లలో లడ్డు విక్రయకేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులరద్దీ కారణంగా మొత్తం 30 లడ్డు విక్రయకేంద్రాలలో నిర్వహించవలసి వున్నందున శీఘ్ర, అతిశీఘ్ర దర్శన భక్తుల ఉచిత లడ్డు ప్రసాద వితరణ బ్రహ్మోత్సవాలలో తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లుగా పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం శీఘ్ర, అతిశీఘ్రదర్శనం టికెట్లకు యథావిధిగా ఉచిత లడ్డు ప్రసాదాలు అందజేయబడుతాయని తెలిపారు.

# నందికొట్కూరు పట్టణం మార్కెట్ యార్డ్ నందు మెగా జాబ్ మేళా కార్యక్రమం...!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర.శివానంద రెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గ ఇంచార్జ్ గౌరు.వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణం మార్కెట్ యార్డ్ నందు మెగా జాబ్ మేళా కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మరియు పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు.జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఏపీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు,ఐ.టీ శాఖ మంత్రి నారా.లోకేష్ యువత కోసం అనేకమైన పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని.అందులో భాగంగానే ఈరోజు ఈమెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ఈ మెగా జాబ్ మేళాలో ప్రతి ఒక్కరు పాల్గొని మీ భవిష్యత్తును మార్చుకోవాలని పిలుపునిచ్చారు.ఎందుకంటే దేశానికి యువత చాలా ముఖ్యమని




అన్నారు.యువత ఈ అవకాశాన్ని అందుపుచ్చుకొని ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని వారు ఆకాంక్షించారు.కాబట్టి యువత ఈ మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు జీవితాలలో వెలుగు తీసుకురావాలని అన్నారు.యువత మార్పు కోసం,యువత అభివృద్ధి కోసం మన ఏ.పీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు,ఐ.టీ శాఖ మంత్రి నారా.లోకేష్ బాబు ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటారని అని అన్నారు.అందులో భాగంగానే మన రాష్ట్రానికి అనేకమైన కంపెనీలను తీసుకువస్తున్నారని తెలియజేశారు.ఈ మెగా జాబ్ మేళాలను సద్విని చేసుకొని ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని వారు ఆకాంక్షించారు.యువత అభివృద్ధి చెందడమే మన ఏపీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు మరియు ఐ.టీ శాఖ మంత్రి నారా.లోకేష్ బాబు యొక్క ఆశయం అని మెగా జాబ్ మేళ కార్యక్రమంలో పాల్గొన్న యువతి యువకులకు దిశా నిర్దేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాద్ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ నల్లమల్ల.రవికుమార్,అమర్ రాజా కంపెనీ వారు,టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,నిరుద్యోగ యువత,యువతి,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అఖిల భారత సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 12 న జయప్రదం చేయండి..!! సీ.పీ.ఐ(ఎం.ఎల్) బరేషన్ పార్టీ పిలుపు...!!

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై సమరశంఖం..!! పిక్కిలి.వెంకటేశ్వర్లు

4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి..!! జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు..బీ.బీ డిమాండ్..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన అఖిల భారత సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలి అని సీ.పీ.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మరియు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బీ.బీ పిలుపునిచ్చారు.నందికొట్కూరు మండల కేంద్రంలో కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్లు,కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.ప్రధాన డిమాండ్లు మరియు ముఖ్యాంశాలు...కార్మిక హక్కుల హననం,శతాబ్ద కాలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటిని పెట్టుబడిదారులకు కొమ్ముకాసే 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు.వీటి వల్ల కార్మికులకు ఒరిగేదేమీ లేదని,ఇది కేవలం బానిసత్వానికి నాంది అని ఆవేదన వ్యక్తం చేశారు.స్కీమ్ వర్కర్ల గోడు..అంగన్‌వాడీ,ఆశా,మున్సిపల్ వర్కర్స్,మిడ్-డేమీల్స్,పాఠశాల పారిశుధ్య కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,ఆటోకార్మికులు,వీ.ఏ.ఓలు మరియు ఉపాధి హామీ యానిమేటర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.వీరికి నెలకు కనీస వేతనం రూ.36,000/- చెల్లించాలి.అని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధి హామీ నిర్వీర్యం 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా కేంద్రం తన సంకుచితత్వాన్ని చాటుకుందని ధ్వజమెత్తారు.వి.బి.రాంజీ మిషన్ పేరుతో పథకంలోని మౌలిక హక్కులను తొలగించడం సరికాదన్నారు.వెంటనే పాత పేరునే కొనసాగిస్తూ?ఏడాదికి 200 రోజుల పని దినాలు,రోజుకురూ.600/-కూలి కల్పించాలని డిమాండ్ చేశారు.వెట్టిచాకిరి వద్దు?పథకాల పేరుతో మహిళా కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటోందని,కనీస వేతనం ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటోందని విమర్శించారు.సమ్మెలో పాల్గొనండి.కేంద్ర ప్రభుత్వం కార్మికులను మభ్యపెడుతూ చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని,హక్కుల రక్షణ కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు,రైతులు,సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు లింగాల.శ్రీనివాసులు,కాటేపోగు.సామన్న,కిసాన్ మహాసభ నాయకులు వేల్పుల.ఏసన్న,బి.రామానాయుడు,ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఎస్.బీబీ,షేక్ చురి బీ,బి. లక్ష్మీదేవి,ఎస్ ముత్తుజాబి తదితరులు పాల్గొన్నారు.




## బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో రూ 2 లక్షల మినీ గోకులం షెడ్డు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య ప్రారంభం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో రూ 2 లక్షలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగానందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య,ఉమ్మడి జిల్లా టీ.డీ.పీ సీనియర్ నాయకులు,నందికొట్కూరు నియోజకవర్గం టి.డి.పి ఇన్చార్జి గౌరు.వెంకట రెడ్డి,పాణ్యశీ నియోజకవర్గం యువ నాయకులు గౌరు.జనార్దన్ రెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని,రైతులకు నూతనంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకం కూడా తీసుకొని రావడం జరిగిందని.రైతుల పక్షాన మన కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,ప్రభుత్వ ఉద్యోగులు,సచివాలయం ఉద్యోగులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోఉచిత బస్సు సదుపాయం







**శ్రీశైలం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుంటున్నారు. భక్తులు సౌకర్యార్థం వారు దిగినచోటు నుంచి ఆయా ప్రదేశాలు వెళ్ళేందుకు దేవస్థానం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించింది. ఈ బస్సులు కైలాసద్వారం నుండి శ్రీశైలం వరకు నడపబడుతున్నాయి. అదేవిధంగా నందిగుడి సర్కిల్ నుంచి ప్రారంభమై గణేశసదన్, సెంట్రల్ పార్కింగ్, విభూతిమఠం జంక్షన్, మల్లమ్మకన్నీరు, శివాజీస్ఫూర్తికేంద్రం, రుద్రాపార్కు, సిద్ధరామప్పకొలను, పాతాళగంగరోడ్డు, ప్రైవేటు సత్రాల మీదుగా మరల నందిగుడి సర్కిల్‌కు చేరుకుంటాయి. కాగా భక్తులరద్దీని బట్టి ఈ రోజు 08.02.2026నాలుగు బస్సులు నడపబడుతున్నాయి. రేపు 09.02.2026 కూడా నాలుగు బస్సులను నడపడం జరుగుతుంది. అదేవిధంగా ఈ నెల 10 మరియు 11 తేదీలలో రోజుకు ఎనిమిది బస్సులు నడపబడుతాయి. అలాగే 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రోజుకు 10 బస్సులను నడపడం జరుగుతుంది.

# 6లో హస్తం జోరు

-గెలుపు లాంచనమే..నా.?

-గ్రామస్తురాలిని వస్తున్న-ఆశీర్వదించండి..

-వార్డు అభివృద్ధి చేయకపోతే -నిలదీయండి..

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మమత గంగూలీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెరికిట్ స్థానికురాలు మమత గంగూలీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. స్థానిక ఓటర్లు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం మమత గంగులి మాట్లాడుతూ చేతి గుర్తుకే ఓటు వేస్తామని హామీ హామీ ఇస్తున్నారని. కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత వార్డులో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాలని మమత గంగూలీ ని కోరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్నా-అభివృద్ధి చేయకపోతే నిలదీయండని సమాధానం చెబుతున్నామన్నారు. బీటీ రోడ్లు, సిసి డ్రైన్ అభివృద్ధి కాకుండా మీ మధ్య ఉండి అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు, బీటీ రోడ్లు, సిసి డ్రైన్ లాంటి అభివృద్ధి పనులు చేసి, త్రాగునీటి సమస్య లేకుండా చేసి, అవినీతికి తావు లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. 36 వార్డుల్లో 6వ వార్డును ఆదర్శ వార్డుగా నిలబెట్టి వార్డు ప్రజల మన్ననలతో పాటు వినయ్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రశంసలు పొందే విధంగా ,6వ వార్డు సేవకురాలిగా పనిచేస్తానని, 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నామన్నారు. వార్డులో కాంగ్రెస్ పార్టీకి చక్కటి స్పందన ఉందని, ఓటర్లు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.

## వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల గౌడ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంకు చెందిన కంది సారిక వినోద్ మేనకోడలు ఆకృతి వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ బిజెపి జిల్లా నాయకుడు పున్న లక్ష్మణ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు అండెం శంకర్ రెడ్డిలు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి. శంకర్ రెడ్డి. శ్రీకాంత్. కుమ్మరి రాజు. రామ్మోహన్ రెడ్డి. పిన్నెం రామచంద్రం. మూదం రవి. చెన్ను గారి నర్సింలు. కంది రాజయ్య. మనోజ్. చింతల వెంకన్న. నల్ల శ్రీనివాస్. చందం రవి కానుగంటి శారద నాగరాజ్ కానుగంటి శంకర్ శ్రీనివాస్ రెడ్డి ,అబ్బయ్య తోపాటు పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## గబ్బిలమడుగు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత కుటుంబ శుభకార్యంలో పాల్గొన్న ధనలక్ష్మి



**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం గబ్బిలమడుగు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు పోతూరు నాగరాజు కుమార్తె రజస్వల కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నాగులపల్లి ధనలక్ష్మి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మాట్లాడి, చిన్నారి ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళి, గడువుకుర్తి సర్పంచ్ సరివేల చందు, కోఆప్షన్ సభ్యులు అడపా కామేష్, జురా జాన్ బాబు, యూత్ అధ్యక్షుడు కుశ రాజు, పంచాయితీరాజ్ విభాగ అధ్యక్షుడు కనిగిరి దుర్గాప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఆద్య రమేష్‌తో పాటు దుర్గాప్రసాద్, ప్రసాద్, రమణ, సోమరాజు, చలమూర్తి రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆత్మీయ వాతావరణం నెలకొని, ప్రజలు నాయకులతో సన్నిహితంగా మమేకమయ్యారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

40 ఏళ్ల ఆ కలయిక అపూర్వం





**కిర్లంపూడి, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో 10 తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు తృతీయ ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా అత్యంత కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు మిత్రులందరూ పాఠశాలకు చేరుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దశాబ్దాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వృత్తిరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, స్నేహం కోసం చదువుకున్న పాఠశాలకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని, 40 ఏళ్ల తర్వాత తమ చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తోటి స్నేహితులకు పేరు పేరు నా పలువురు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హౌసి, లెమన్ స్పూన్ బకెట్ బాల్ వంటి ఆటలు ఆడి చాలా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సేనాపతి కన్నబాబు,గొడే శేఖర్, ఎల్ ఐ సి బుజ్జి,గొడే బుజ్జి,గొంప రామకృష్ణ,గొంప లక్ష్మినారాయణ, పడమటి పండు,బళ్ళ చంద్రమోహన్, గంటా రామకృష్ణ, కిల్లంపల్లి గున్నబాబు,పువ్వల స్వామి,గుబ్బల రాఘవ,దొడ్డి పైడిరాజు,గుద్దాటి ఆనందరావు,ఉడతా అప్పారావు, బోణం ఉమాదేవి, శేషవేణి, నర్సామాంబ, శ్యామల,శుద్దపల్లి లలిత, వట్టూరి విజయలక్ష్మి అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాలలో సందడి చేశారు.

## ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఘనంగా పందిరిరాట



**రంపచోడవరం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం పట్టణంలోని స్థానిక సంత మార్కెట్ రోడ్ చివర, వాగు ఒడ్డున కొలువైన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సన్నాహకంగా పందిరిరాట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శ్రీలింగాల సీతారామాంజనేయ ప్రసన్న కుమార్ శర్మ అర్చకత్వంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ పరిసరాల్లో పందిరిరాట కార్యక్రమం సాగి, భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, ధార్మిక సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కమిటీ సభ్యులు సమన్వయంతో చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కృపతో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వెంకటరామారెడ్డి కూడా పాల్గొని, మహాశివరాత్రి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు.

అఖండ భూమి

సోమవారం 09-02-2026

# ఓబీసీ వర్గాలపై దృష్టి పెంచిన బీజేపీ పోలవరం జిల్లాలో సంస్థాగత బలోపేతానికి అడుగులు



**రంపచోడవరం నియోజకవర్గం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లాలో వెనుకబడిన వర్గాల రాజకీయ ప్రతినిధిత్వాన్ని మరింత పటిష్టం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ కీలక అడుగులు వేసింది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పోలవరం జిల్లా ఓబీసీ విభాగానికి కొత్త పదాధికారులను నియమిస్తూ సంస్థాగత పునర్వ్యవస్థీకరణ చేపట్టింది.ఈ క్రమంలో రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంగా జిల్లా ఓబీసీ పదాధిపతుల సమావేశాన్ని నిర్వహించారు. పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశంలో పలు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఓబీసీ వర్గాల సమస్యలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నియామకాలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జిల్లా బీజేపీ అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి ఆదేశాల మేరకు రాష్ట్ర బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు కాలపు సాయిరాం, జిల్లా అధ్యక్షుడు ఐవివి ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. గంగవరం మండలం నుంచి ఆవాలు దుర్గ ప్రసాద్‌ను పోలవరం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా నియమించగా, మేడ శెట్టిసూర్యచంద్రరావును ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ చేయడం, స్థానిక సమస్యలపై పోరాటం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కొత్తగా నియమితులైన నాయకుల ప్రధాన బాధ్యతగా ఉండాలని సూచించారు. పోలవరం జిల్లాలో బీజేపీని సామాజికంగా, రాజకీయంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని ఈ సమావేశం ద్వారా స్పష్టమైన సందేశం వెళ్లిందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, ఓబీసీ విభాగ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదరసా జీనతుల్ ఖురాన్ అరబిక్ కళాశాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి..



**చిలకలూరిపేట ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని చీరాల రోడ్డులోని మద్ది నగర్ వద్దనున్న మదరసా జీనతుల్ ఖురాన్ అరబిక్ కళాశాల ఒ జీనతుల్ ఉర్దూ--ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో ఉర్దూ నందు డిగ్రీ పూర్తి చేసిన 12మంది విద్యార్థులకు ఉర్దూ ఒ అరబిక్ డిగ్రీ పట్టాల ప్రదానోత్సవం మరియు బహుమతులను మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అందచేయడం జరిగింది.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పేద ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు, పేద ముస్లిం కుటుంబాలకు మదరసా జీనతుల్ కమిటీ వారి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను పుల్లారావు కొనియాడారు, ఈ కార్యక్రమములో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్, గట్టినేని రమేష్,తుబాటి శ్రీహరిబాబు, మదరసా కరస్పాండెంట్ మౌలానా ఖలీద్ ఖాన్ నద్వీ, సెక్రటరీ షేక్ అబ్దుల్ రెహమాన్ (కాటన్), ప్రిన్సిపాల్ ముఫ్తీ అనాస్ ఖాన్ నద్వి, షేక్ బాజీ, షేక్ భారీ, సిద్ధిక్, అన్వర్ మరియు నిర్వహణ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు...

# పొగాకు పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటింపు..!!, 10 ఎకరాల పంట బూడిద..!! రైతుకు రూ.5 లక్షల పంట నష్టం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా మిద్దూరు మండలంలోని వీపనగండ్ల గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన రైతు మాల.శ్రీరాములు కౌలుకు తీసుకున్న 10 ఎకరాల్లో సాగు చేసిన పొగాకు షెడ్డుకు గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి నిప్పంటించినట్లు సమాచారం.ఆరు నెలల కష్టంతో పండించిన పొగాకు పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతు శ్రీరాములు కన్నీటి పర్యంతమయ్యాడు.ఈ ఘటనలో దాదాపు 32 క్వింటాల పొగాకు పూర్తిగా దగ్ధమై,సుమారు రూ.5 లక్షల నష్టం జరిగినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న మిద్దూరు ఎస్సై ఓబులేసు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.బాధిత రైతు నుంచి వివరాలు సేకరించిన పోలీసులు,పంట దహనం వెనుక ఉన్న కారణాలపై దర్యాప్తు ప్రారంభించార.ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.గ్రామంలో ఈ ఘటన కలకలం రేపగా,రైతులకు భద్రత కల్పించి,అంతేకాకుండా ప్రభుత్వం రైతుకు ఆర్థిక సహాయం చేయాలి.అని స్థానికులు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల పరిశీలన.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డ్ నుండి అబ్జర్వర్ చాణుక్యుడు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరు, ల్యాబ్ సదుపాయాలు, పరీక్షల నిర్వహణలో పాటిస్తున్న నియమ నిబంధనలను పరిశీలించిన ఆయన, అన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు జిల్లా డి.ఈ. సి. సభ్యులు ఎం. స్వామినాయుడు కళాశాలను సందర్శించి పరీక్షల ప్రక్రియను పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణపై కళాశాల అధ్యాపకులు తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. ప్రిన్సిపల్ గౌరీ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో 700 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం

పీఠంపై కూర్చున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు, సునీత దంపతులు







**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల క్షేత్రంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో నిర్వహించే దైవ కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతుల పర్యవేక్షణలో శ్రీరామ సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మహోత్సవం నిర్వహించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతు నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ కుమార్తె తోట సునీత సర్వారాయుడు దంపతులు పి టలపై కూర్చుని వ్రత మహోత్సవాన్ని నిర్వహించారు. 700 మంది దంపతులు సామూహిక వ్రతాలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం ప్యాకెట్స్ పంపిణీ చేశారు. సాయంత్రం రమ సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణం నిర్వహిస్తున్నామని ఈ ప్రాంతం అంతా సుభిక్షంగా ఉండేందుకు లోక కళ్యాణార్థం ఈ దైవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కుటమి నాయకులు, అన్నవరం దేవస్థానం వేదం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలోమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీశైలం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రిని పురస్కరించుకని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు 08.02.2026 నుండి18.02.2026 వరకునిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ రోజు 08.02.202 ప్రారంభమయ్యాయి.కాగా ఈ ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి. ఈ ప్రారంభపూజలలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, సంబంధిత అధికారులు, స్థానాచార్యులు ( అధ్యాపక), అర్చకస్వాములు, వేదపండితులు పాల్గొన్నారు.

యాగశాల ప్రవేశం :ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు.

వేదస్వస్తి : ఆలయప్రవేశం చేసిన వెంటనే వేదపండితులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.

శివసంకల్పం : వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యుల అధ్యాపకులు వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. దీనికే శివసంకల్పం అని పేరు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు సంకల్పపఠనం చేశారు.పుణ్యాహవచనం గణపతిపూజ తరువాత పుణ్యాహవచనం జరిపించబడింది. వృద్ధి మరియు అభ్యుదయాల కోసం ఈ పుణ్యాహవచనం జరిపించబడింది.

చండీశ్వరపూజ : సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ బ్రహ్మోత్సవాలు సృష్టికర్తఅయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో, క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది.

అందుకే యాగశాల ప్రవేశం తరువాత చండీశ్వరుని ప్రత్యేకంగా పూజాదికాలు జరిపించడం సంప్రదాయం.

కంకణ పూజ, కంకణధారణ





చండీశ్వరపూజ తరువాత కంకణాలకు రక్షాబంధనాలకు శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత కంకణధారణ జరిపించబడింది.


ఋత్విగ్వరణం :

కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్విక్కులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

అఖండస్థాపన : ఋత్విగ్వరణం తరువాత అఖండదీపస్థాపన చేయబడింది. అనంతరం వాస్తుపూజ చేయబడింది. తరువాత వాస్తు హోమం నిర్వహించబడింది.

రుద్రకలశస్థాపన : వాస్తు హోమం తరువాత మండపారాధన చేసి రుద్ర కలశస్థాపన చేయబడింది. కలశస్థాపన తరువాత కలశార్చన జరిపించబడింది. తరువాత పంచావరణార్చనలు నిర్వహించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం జపానుష్ఠానాలు జరిపించబడ్డాయి. అంకురార్పణ బ్రహ్మోత్సవాల మొదటిరోజు సాయంకాలం జరిగే అంకురార్పణకు ఎంతో విశేషముంది. ఈ కార్యక్రమములో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత పునీత ప్రదేశములోని మట్టిని సేకరించి యాగశాలకు తీసుకువస్తారు. దీనినే " మృత్సంగ్రహణం" అంటారు. తరువాత ఈ మట్టిని తొమ్మిది పాలికలలో మూకుళ్ళలోనింపి, దాంట్లో నవధాన్యాలను పోసి, ఆ మట్టిలో మొలకెత్తించే పనిని ప్రారంభిస్తారు. ఈ అంకురారోపణ కార్యక్రమానికి చంద్రుడు అధిపతి, శుక్లపక్ష చంద్రునివలే పాలికలలోని నవధ్యానాలు సైతం దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థిస్తారు. పాలికలలో రోజూ నీరు పోసి నవధాన్యాలు పచ్చగా మొలకెత్తేలా చూస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు.

ధ్వజారోహణ :బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆలయప్రాంగణంలో ప్రధాన ధ్వజస్తంభం మీద పతాకావిష్కరణ




చేయడమే ఈ ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని చిత్రీకరిస్తారు. దీనికే నంది ధ్వజపటం అని పేరు. దీనిని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన ప్రత్యేక తాడును సిద్ధం చేస్తారు. తరువాత నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి సమక్షములో పూజాదికాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములోనే భేరీపూజ కూడా నిర్వహించబడుతుంది. ఈ భేరీపూజలో డోలు వాద్యానికి పూజాదికాలు జరుగుతాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో ఆయాదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ నందిపతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి, రోజూ పద్ధతి ప్రకారంగా వారికి నివేదన సమర్పిస్తారు. బ్రహ్మోత్సవ సమయములో దేవతలంతా క్షేత్రంలోనే వుంటూ ఉత్సవాన్ని తిలకిస్తారని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి.

# గిరిజన పిల్లల ఆరోగ్యంపై అలారం మోగించిన దేవరపల్లి ఘటన

ప్రశాంతంగా సాగుతున్న ఆశ్రమ జీవితం

**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ దేవరపల్లి గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల. అడవుల మధ్య, విద్యనే ఆశగా చేసుకుని చదువుతున్న గిరిజన విద్యార్థులతో నిత్యం ప్రశాంతంగా సాగాల్సిన ఈ పాఠశాల వాతావరణం ఒక్కసారిగా కలవరానికి గురైంది.

**ఒక్కసారిగా అస్వస్థత... ఆందోళన**

పాఠశాలలో భోజనం చేసిన అనంతరం పలువురు విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారు. విషయం బయటకు రావడంతో గ్రామంలోనే కాకుండా మండల స్థాయిలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇది సాధారణ అనారోగ్యమా? లేక ఫుడ్ పాయిజనింగ్?? అన్న అనుమానాలు మొదలయ్యాయి.

**సమాచారం... వెంటనే స్పందన**

ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి ఆలస్యం చేయకుండా విజయవాడ నుంచి హుటాహుటిన బయలుదేరారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై చిన్న నిర్లక్ష్యానికైనా చోటు ఉండకూడదనే దృఢ సంకల్పంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలన**

దేవరపల్లి ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న చైర్మన్, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. వంటశాల, భోజన సరఫరా విధానం, తాగునీటి సదుపాయం, శుభ్రత పరిస్థితులను కళ్లారా చూశారు. ఈ పరిశీలనలో అనేక లోపాలు వెలుగులోకి వచ్చాయి.

**లోపాలే కారణమా?**

ఆహార పదార్థాలు సరిగా ఉడకకపోవడం, నిర్దేశిత మెనూను పాటించకపోవడం, శుభ్రత లోపించడం, తాగునీటి సరఫరా సరిగా లేకపోవడం, ట్యాప్ వాటర్ పూర్తిగా పనిచేయకపోవడం వంటి అంశాలు చైర్మన్ దృష్టికి వచ్చాయి. ఇవన్నీ కలిసి ఈ ఘటనకు కారణమయ్యాయని ఆయన స్పష్టం చేశారు.



**ఆసుపత్రిలో పిల్లలతో మమేకం**

మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంపచోడవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను చైర్మన్ స్వయంగా పరామర్శించారు. పిల్లలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. "గిరిజన పిల్లలకు ఏ సమస్య వచ్చినా అది నా కుటుంబానికి జరిగినట్టే" అంటూ భావోద్వేగంగా స్పందించారు.

అధికారులపై ఆగ్రహం, స్పష్టమైన ఆదేశాలు

పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చైర్మన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైన సామాగ్రి, వసతులు వెంటనే కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

**నిధుల హామీ... భరోసా**

చైర్మన్ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించి, దేవరపల్లి ఆశ్రమ పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో కొంత భరోసా నింపింది.

**చెక్‌పోస్ట్ తనిఖీ... మరో లోపం బట్టబయలు**

ఈ పర్యటనలో భాగంగా మారేడుమిల్లి చెక్‌పోస్ట్‌ను కూడా చైర్మన్ తనిఖీ చేశారు. అక్కడ సరైన రసీదు నిర్వహణ లేదని గుర్తించి, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను హెచ్చరించారు.







**ఒక ఘటన... పెద్ద హెచ్చరిక**

దేవరపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఘటన ఒక్క ఫుడ్ పాయిజనింగ్ సంఘటన మాత్రమే కాదు. గిరిజన విద్యార్థుల సంక్షేమంలో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని గుర్తు చేసే ఒక పెద్ద హెచ్చరికగా నిలిచింది.

# పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ..

ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుటుంబాలకు "చేయూత" నిస్తోంది...





**చిలకలూరిపేట ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఒ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, చిలకలూరిపేట నియోజక వర్గ ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఆదివారం సమితి కార్యాలయంలో జరిగినది.దాతలు శనగల హనుమత్ శాస్త్రి ,పోలూరి రామచంద్ర మౌళి.గౌరవాధ్యక్షులు చల్లా వేంకట హనుమత్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబాలు స్వావలంబన సాధించే దిశగా కృషిచేయాలని, అర్హులైన వారికి వృత్తి శిక్షణ ఇచ్చి, పరిశ్రమ ఏర్పాటుకు కావాల్సిన ఆర్థిక సహాయం అందించే విధంగా కార్యక్రమం రూపొందించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు ఏకా మారుతి రామశర్మ, కార్యదర్శి పోలూరి రామచంద్ర మౌళి, పావులూరి శేషగిరిరావు, చావలి మల్లేశ్వర రావు, శనగల హనుమత్ శాస్త్రి.ఉదయగిరి శ్రావణ్ కుమార్, కోపల్లె తులసి రామ్, పి.ప్రసాద్, రాళ్ళబండి సాయిరామ్, ఏకా లలితకుమారి, మిన్నికంటి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం సూర్య పీఠం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో అన్నసంతర్పణ



**గోకవరం, ఫిబ్రవరి 08;(అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలోని సూర్య పీఠం ప్రాంగణంలో ఆదివారం సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమం ఉదయం నుంచే ప్రారంభమై ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో భాగంగా భక్తులకు శుభ్రంగా, సంప్రదాయ పద్ధతిలో తయారు చేసిన అన్నప్రసాదాన్ని అందజేశారు. సూర్య దేవుని కృపతో ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టడం మహత్తర ధర్మమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో సేవా భావనను పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, అవసరమున్నవారికి అన్నసంతర్పణ చేయడం ద్వారా మానవత్వం నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, మహిళలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని అన్నప్రసాద పంపిణీలో సేవలందించారు. సూర్య పీఠం ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతూ, సేవా భావంతో నిండిపోయింది. ఈ అన్నసంతర్పణ కార్యక్రమం భక్తులు, స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతూ ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవకు ప్రతీకగా నిలిచింది.

# రంప యర్రంపాలెంలో దేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**గోకవరం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామం గంగభవాని నగర్‌లో కొలువైన శ్రీశ్రీశ్రీ దేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా జరిగింది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిత కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో యువత బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ, బాణాసంచా కాల్పులు, తీన్మార్ డప్పుల నడుమ, పూల వర్షం కురిపిస్తూ కంబాల శ్రీనివాసరావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంబాల శ్రీనివాసరావు, మహిళలు చేపట్టిన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, గ్రామ ప్రజలతో సన్నిహితంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా దేవి అమ్మవారి వార్షికోత్సవ నిర్వహణకు 50 వేల రూపాయలు



విరాళంగా అందజేయడంతో పాటు, అన్నసమారాధన కార్యక్రమానికి 20 బస్తాలు బియ్యం విరాళంగా అందజేశారు. ఈ విరాళాలను గ్రామ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావును శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, పెద్దాడ వెంకన్న దొర, రాయపాటి సత్యనారాయణ, దేశాల నరేష్, తుమ్మల బుజ్జి, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, గంట రాధాకృష్ణ, కళ్లా బుజ్జి, మళ్లా సుభద్ర, కాళ్ల సత్యవతి, పోతుల కుమారి, కాళ్ల శివ, ప్రసాద్, ఫలిక కుమార్, దసింపూడి వెంకటేశ్వరరావు, శెట్టి శ్రీను, ఫలంశెట్టి నాని, నామాల వీరబాబు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ దేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం గ్రామంలో భక్తి వాతావరణాన్ని నింపుతూ, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# పార్టీ రాజ్యాంగాన్ని అనుసరించి పనిచేయాలి

కోఆర్డినేటర్‌ను నియమించే అధికారం వెంకట్‌కు లేదు

సిటీ అధ్యక్షుడు లేకుండా సమావేశం ఎలా పెడతారు

కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ టికె, నగర అధ్యక్షులు బాలేపల్లి

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** పార్టీలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు ఎవరైనా సరే పార్టీ రాజ్యాంగాన్ని అనుసరించి మాత్రమే పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్ టికె విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్‌లు సూచించారు. స్థానిక మున్సిపల్ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిటీ కోఆర్డ్‌నేటర్ వంటి పదవులను పిసిసి నియమించాలే తప్ప, జిల్లా అధ్యక్షునికి నియమించే అధికారం ఉండదన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్షులు వెంకట్ నియమించిన నియామకాలు చెల్లవని స్పష్టం చేశారు. సిటీ అధ్యక్షుల బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య సముపార్జనకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, ఆ పార్టీకి ఒక క్రమశిక్షణ, ఒక రాజ్యాంగం అంటూ ఉంటుందన్నారు. పార్టీలో ఎంతటి వారైనా సరే ఆ పరిధిలోనే పనిచేయాలి తప్ప పార్టీలో వర్గాలను పెంచి పోషించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. సిటీలో ఏ సమావేశం జరిగినా దానికి పార్టీ సిటీ అధ్యక్షుడే అధ్యక్షత వహించాల్సి ఉంటుందన్నారు. అంతే తప్ప ఎవరి కార్యాలయంలోనో సమావేశాలు నిర్వహించడం సరికాదన్నారు. కొవ్వూరి శ్రీనివాస్‌ను సిటీ కోఆర్డినేటగా నియమించడానికి బోడ వెంకట్‌కు అధికారం లేదన్నారు. ఇటువంటి నియామకాలను పిసిసి అధ్యక్షురాలు నియమించాల్సి ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీలో ఉన్న అరిగెల అరుణకుమారి కూడా ఆ సమావేశానికి హాజరు కావడం ద్వారా ఏమి సందేశం ఇవ్వాలనుకున్నారని ప్రశ్నించారు. క్రమశిక్షణ కమిటీలో ఉన్న వారు పార్టీలో వర్గవిభేదాలు లేకుండా సమన్వయ పర్చాలని అంతే తప్ప విభేదాలు సృష్టించే విధంగా నిర్వహించిన సమావేశానికి హాజరు కావడం సరికాదన్నారు. ఇప్పుడిప్పుడే బలోపేతం అవుతున్న పార్టీని బలహీన పరిచే విధానాలు అనుసరిస్తూ, రాహుల్‌ని ప్రధాని చేయడానికి, షర్మిలమ్మను సిఎంను చేయడానికి కృషిచేస్తామంటూ ఏవిధంగా ప్రకటనలు చేస్తారని మండిపడ్డారు. గతంలో టికె, తనకు మధ్య వచ్చిన విభేదాలపై పార్టీ అధిష్టానం పిలిపించి మాట్లాడిందని పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సూచించిందని, ఆమేరకు కలిసి పనిచేస్తున్నామన్నారు. ఇటీవల పార్టీలో పదవుల నియామకానికి పరిశీలకులను పంపించి, వారి నివేదిక మేరకు తనను తిరిగి సిటీ అధ్యక్షునిగా నియమించడం జరిగిందన్నారు. అయితే టికె విషయంలో అన్యాయం జరిగిందన్నారు. టికె జిల్లా అధ్యక్షునిగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో తూర్పుగోదావరి జిల్లాను నెంబర్ 1 స్థానంలో ఉంచారన్నారు. లాబియింగ్ కారణంగానే ఆయనను తప్పించారన్నారు. రాహుల్‌ని ప్రధానిని చేయడానికి, షర్మిలమ్మను సిఎంను చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణకు షర్మిలమ్మ చేపట్టిన యాత్ర మార్చిలో జిల్లాకు విచ్చేస్తుందని, ఆ యాత్ర జిల్లాలో విజయవంతం చేయడానికి కృషి చేస్తామన్నారు. పిసిసి అనుమతి లేకుండా బోడా వెంకట్ ప్రకటించిన పదవులు చెల్లవని స్పష్టం చేశారు. ప్రత్యేక సమావేశం పెట్టిన వారు తమతో కలిసి పనిచేసిన వారేనని, వారికే గనుక పదవులు కావాలనుకుంటే తమతో కలిసి పనిచేస్తే వారి అర్హత మేరకు పదవుల కొరకు పిసిసికి సిఫారస్సు చేస్తామన్నారు. టికె విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొందరు అవగాహనరాహిత్యంతో వ్యవహరిస్తున్నారన్నారు. సిటీ అధ్యక్ష, కోఆర్డినేటర్ వంటి పదవులను కేలం పిసిసి మాత్రమే ప్రకటిస్తుందన్నారు. ప్రస్తుతం తాను రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్, సిటీ కోఆర్డినేటర్ రెండు పదవుల్లో ఉన్నామన్నారు. పార్లమెంట్ కోఆర్డినేటర్ పదవిలో తనను షర్మిలరెడ్డి నియమించారని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని కోఆర్డినేటర్‌లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీజీ పేరు లేకుండా చేయడానికి కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. కేంద్రం జీరాంజీ పథకం తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరు గారుస్తుందన్నారు. గతంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90 శాతం నిధులు ఇచ్చేదని, జీ రాంజీ పథకంలో కేంద్రం 60శాతం మాత్రమే నిధులు ఇస్తుందని, దీని వల్ల రాష్ట్రంపై రూ.5వేల కోట్ల భారం పడుతుందని, ఈ నిధులు రాష్ట్రం పెట్టకుంటే పథకం అమలు కాదన్నారు. షర్మిల యాత్రకు ప్రజలనుంచి మంచి స్పందన వస్తుందన్నారు. మార్చిలో జిల్లాకు షర్మిల యాత్ర వస్తుందని, ఈ య్యాతను విజయవంతం చేయడానికకి కృషి చేస్తామన్నారు. ఈనెల 13న మాజీ ఎంపి జేడి శీలం నగరానికి విచ్చేస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ మహిళా







విభాగం జిల్లా అధ్యక్షురాలు మోతా శారదా మాట్లాడుతూ తాము పార్టీ పట్ల అభిమానంతో పనిచేస్తున్నామే తప్ప పదువుల కోసం కాదన్నారు. పార్టీకి ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతుందని, పార్టీలో గ్రూపులను ప్రోత్సహించడం ద్వారా పార్టీ పటిష్టతను దెబ్బతీయొద్దని సూచించారు. క్రమశిక్షణ కమిటీలో ఉన్న అరిగెల అరుణకుమారి కూడా ఆ సమావేశానికి హాజరుకావడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. విలేకరుల సమావేశలో పార్టీ నాయకులు తడాల కొండలరావు, తాడి సూరిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం, బత్తిన చంద్రరావు, ఎస్తేరు రాణి, షేక్ లలిత, సింధియా రాణి, కెవి ఆనంద్‌కుమారి, కె శారాగ్రేస్, రత్నం వెంకట్రావు, జాలా నటరాజ్, సాకా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి న్యాయం చేస్తా

తూర్పుగోదావరి జిల్లాలో ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సీనియర్ నాయకులతో కలిసి పని చేయడం నా అదృష్టం

ఘనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

భారీ ర్యాలీగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

రాజానగరం నియోజవర్గంలో బొడ్డు వెంకటరమణ చౌదరి కి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంటే ప్రాణం



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** తనపై నమ్మకం ఉంచి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉంటానని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రుడా చైర్మన్ రాజానగరం ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి చెరుకూరి కళ్యాణ మండపంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా బూరుగుపూడి గేటు





వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి చెరుకూరి కళ్యాణ మండపం కు చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రుడా చైర్మన్, రాజానగరం ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా కాశీ నవీన్ తదితర 42 మంది కార్యవర్గంతో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఉపసభాపతి రెడ్డి సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ 2029లో తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో మళ్లీ కూటమిగా అధికారంలోకి తేవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపు ఇచ్చారు. మనది భూతుల పార్టీ కాదని సిద్ధాంతాలు, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల సైన్యంతో నిరంతరం పనిచేసే శక్తి ఉన్న పార్టీ అని వ్యాఖ్యానించారు .మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు సిద్ధాంతాలను పాటిస్తూ అందరూ ముందుకు సాగాలని సూచించారు.జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఉన్న ఎమ్మెల్యేలు,సీనియర్ నాయకులు, కలుపుకుని పార్టీని ముందుకు నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. వారితో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరుల అండతో కూటమి ప్రభుత్వ విధానాలను, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సహకారంతో జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేసేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామని వెల్లడించారు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి నూతన కార్యవర్గానికి పుష్ప గుచ్చాలు అందజేసి దుస్సాలువాతో అభినందన సత్కారాలు చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవం లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జోన్ -2 కోఆర్డినేటర్ సుజయ్ కృష్ణ రంగారావు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, బండారు సత్యానందరావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మహాసేన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయకపోతే నిలదీయండి

-ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 29వ వార్డును వార్డును అభివృద్ధి చేస్తాను ఓటర్లు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమల సుమన్ చెప్పారు.ఆర్మూర్ పట్టణం 29వ వార్డులో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి తిరుమల సుమన్ ఇంటింటి ప్రచారం చేశారు. గతంలోని కౌన్సిలర్లు వార్డులో ఉన్న సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. అనేక ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తనను ఆశీర్వదించి చేతు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు. ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నానని తాను గెలిస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. పరిష్కరించకపోతే నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సహాయంతో నిధులు తీసుకొచ్చి సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మిస్తానన్నారు. గత పదేళ్లలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. పింఛన్లు, ఇంద్రమ్మ ఇల్లు, డ్వాక్రా మహిళలకు రుణాలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

**మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 08. (అఖండ భూమి న్యూస్ ): 2026 సంవత్సరానికి సంబంధించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రజావాణి నిర్వహణకు అవకాశం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యి, కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని మళ్లీ యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.**

# నర్సీపట్నం లో లైన్స్ క్లబ్ నవ్య రజితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు



**అనకాపల్లి జిల్లా నాతవరం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** లైన్స్ క్లబ్ రీజనల్ కాన్ఫరెన్స్ సమావేశం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ లైన్స్ క్లబ్ మూడవ వైస్ ప్రెసిడెంట్ వి విజయ్ కుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు 25 ఏళ్ల సేవల సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో డిస్టిక్ గవర్నర్ డి సూర్య ప్రకాష్ తో పాటు పలువురు లైన్స్ క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు సుమారు 300 మందికి పైగా సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వి బి జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అవగాహన సదస్సు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం లో నర్సీపట్నం నవనిర్మాణ సమితి మందిరంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వి బి జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నూతన చట్టం గురించి అసెంబ్లీ స్థాయిలో అవగాహన సమావేశం నిర్వహిస్తున్నందున బిజెపి జిల్లా అసెంబ్లీ మండల అధ్యక్షులు మరియు నలుగురు సభ్యులు ఈ సమావేశమునకు తప్పక హాజరు కాగలరు ఈ సమావేశమునకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జిల్లా వి బి జి రాంజీ కన్వీనర్ బివిఎస్ వర్మ తదితరులు విచ్చేయుచున్నారు కావున అందరూ హాజరై ఈ సమావేశాన్ని దిగ్విజయం చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాళ్ల సుబ్బారావు తెలిపారు

# పర్యాటక రంగానికి తలమానికం 'కొండవీడు

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ఘన స్వాగతం





**చిలకలూరిపేట ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతిష్టను చాటిచెప్పేలా కొండవీడు ఉత్సవాలు రెండో రోజు ఆదివారం కూడా అత్యంత వైభవంగా సాగుతున్నాయి. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ కోట పరిసరాలు పర్యాటకుల రాకతో జనసందోహంగా మారాయి. ఈ వేడుకలకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

**కొండవీడు జిల్లా పర్యాటక రంగానికి తలమానికం..**

ఈ సందర్భంగా పెంటేల బాలాజీ మాట్లాడుతూ.. కొండవీటి ఉత్సవాలు స్థానిక సంస్కృతిని, చరిత్రను నేటి తరానికి పరిచయం చేసేలా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని పునరుద్ధరించడమే కాకుండా, దానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పర్యవేక్షణలో ఈ ఉత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నారని ఆయన కొనియాడారు. ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. చిలకలూరిపేట ఖ్యాతిని పెంచే అత్యంత ప్రాచీనమైన కొండవీడు కోట, జిల్లా పర్యాటక రంగానికి ఒక తలమానికం వంటిదని బాలాజీ అభివర్ణించారు. చారిత్రక సంపదను కాపాడుకుంటూనే, ఆధునిక వసతులతో ఈ ప్రాంతాన్ని అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఉత్సవాలు కేవలం వినోదానికే కాకుండా, ప్రాచీన వైభవాన్ని చాటిచెప్పే వేదికగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా ఆర్డో మధులత,జిల్లా ఎఫ్ డి ఓ పలువురు అధికారులు, జనసేన పార్టీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలిసిన ఇళ్ల అప్పారావు



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రంపచోడవరం బూత్ అబ్జర్వర్ ఇళ్ల అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. రంపచోడవరం నియోజకవర్గం లో గ్రామస్థాయి నుండి బూత్ కమిటీలను బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇళ్ల అప్పారావు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో బూత్ లెవెల్ నుండి పార్టీని బలోపేతం చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

49వ డివిజన్ కార్పొరేటర్ గా

బి ఆర్ యస్ వి. సాయి హర్షవర్ధన్ రెడ్డి

49వ వార్డులో ఊపందుకున్న ప్రచారం

కారు గుర్తుకే మన ఓటు

వార్డులో జోరుగా ప్రచారం ఓటర్ల నుండి భారీ స్పందన





**ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** 49వ వార్డులోని ఓటర్లు తనను ఆశీర్వదించి మున్సిపల్ కౌన్సిల్ కు పంపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వార్డును పట్టణంలో అన్ని వార్డుల కన్నా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని 49వ వార్డు బి ఆర్ ఎస్ వి సాయి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో వార్డు పెద్దలతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందర్నీ సమానంగా కలుసుకొని వారికి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. వార్డులో అన్ని చోట్లలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. తాము నిర్వహించిన ప్రచారానికి ఓటర్ల నుండి ప్రజల నుండి భారీ స్పందన లభిస్తుందని అన్నారు. గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఆయుధంగా ప్రజల ముందుకు వచ్చానని, ప్రజలు తనకు విజయాన్ని అందించి ఆశీర్వదించాలని అన్నారు. గతంలో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ద్వారా తన పనితనాన్ని చూపగలిగానని, మరో అవకాశం ఇస్తే తప్పనిసరిగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ దిశగా తనకు మద్దతు ముందుకు నడిపిస్తున్న నాయకులు బొక్క రవికుమార్ రిటైర్డ్ శ్రీనివాసులు జగదీశ్వర్ చారి ఆయన వెంబడి పేర్కొన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఆయనతో పాటు నవీన్ నరేష్ జయప్రకాష్ క్రిష్టప్ప రామ్ రెడ్డి శివానంద్ ఫిరోజ్ నరేష్ నవీన్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు..

# గెలిపించండి 16వ వార్డును అభివృద్ధి చేస్తా

-ప్రజలతో ఉంటా సేవ చేస్తా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 16వ వార్డు ప్రజలు ఆదరించి గెలిపిస్తే అన్నివేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొచ్కర్ కోలు సవిత చక్రు అన్నారు. ఆర్మూర్ పట్టణములో 16వ వార్డులోని రాంనగర్ కాలనీలో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ సవిత చక్రు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి గెలిపించాలన్నారు. వార్డులో ఉన్న ప్రతి సమస్యను తెలుసుకొని తాను ముందుండి పరిష్కరిస్తానన్నారు. కాలనీవాసులు ఇతర పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కాంగ్రెస్ తోనే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రుణాలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు కాంగ్రెస్ తోనే సాధ్యమైందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అందుబాటులో ఉంటా మరింత అభివృద్ధి చేస్తా

-కరోనా సమయంలో సేవలు చేశా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 20వ వార్డు ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించి అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇర్ఫానా బేగం మున్ను భాయ్ చెప్పారు. 20వ వార్డులో ఆదివారం ఇర్ఫానా బేగం మున్ను భాయ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన గుర్తు బ్యాట్ కు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.కరోనా సమయంలో పేదవారికి సేవ చేశానని గుర్తు చేశారు. తనకు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన వాహనంతో ఢీ కొట్టిన వానదారుడికి క్షమించి వదిలేశాను తప్ప శిక్షించలేదన్నారు. గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా మీ అండదండలతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు బ్యాట్ అని చెప్పారు. తనను రెండోసారి ఆశీర్వదించి బ్యాట గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను విజయం సాధిస్తే గతంలో కంటే ఇంకా ఎక్కువగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇర్ఫానా బేగం మున్ను భాయ్ ఇంటింటికి వెళ్లి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అవినీతి లేని పాలన అందిస్తా

-మీతో ఉండి అభివృద్ధి పనులు చేస్తా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే అవినీతి లేని పాలన అందిస్తానని బిజెపి అభ్యర్థి మ్యాక ప్రవళిక శ్రీకాంత్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 19వ వార్డులో ఆదివారం విద్యానగర్, ఎన్టీఆర్ కాలనీ, జర్నలిస్టు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనేక ఏళ్లుగా ఈ వార్డులో సమస్యలు నెలకొని ఉన్నాయని చెప్పారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులు చేయడానికి ముందు ఉంటానన్నారు. ఓటర్లు అన్ని గమనించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. మీలో ఒకరిగా కాలనీలో ఉంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు ఇచ్చి ప్రచారం చేశారు.

# సేవకురాలిగా పని చేస్తా గెలిపించండి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి: 08 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, తనను మూడవ వార్డు కౌన్సిలర్ గా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకురాలిగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోత్కూరి విజయ లింగాగౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించి 3వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మోత్కూరి విజయ లింగాగౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో 60 శాతం రోడ్లు, మురికి కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. మిగతా వాటిని ఎన్నికైన తర్వాత పూర్తి చేస్తామన్నారు. 100% కాలనీలలో బీటీ రోడ్లు, మురికి కాలువలు చేయిస్తానన్నారు. మీ కుటుంబ సభ్యురాలిగా భావించి చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి పనులు చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. అర్ధరాత్రి ఫోన్ చేసిన మీ ముంగిట వచ్చి సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఇతరుల మాటలు నమ్మి మోసపోవద్దని చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని చెప్పారు. మహిళలతో కలిసి ర్యాలీగా వెళ్లి ప్రచారం చేశారు.

# రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయిస్తా

-ఒక్కసారి అవకాశం ఇవ్వండి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చేతు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డు లోని ప్రజలకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంగీత ఖాందెష్ శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 18వ వార్డులోని రంగాచారి నగర్ లో ఇంటింటికి తిరిగి సంగీత ప్రచారం చేశారు. కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ తెలుసుకున్నాం అన్నారు. ఆ సమస్యలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఇతర పార్టీలకు ఓట్లు వేస్తే అభివృద్ధి జరగదన్నారు. ఇతర పార్టీల నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె కోరారు. 18 వ వార్డు ప్రజలు చేతు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# పాలకుడిని కాదు సేవకురాలిగా పనిచేస్తా

-ఎల్లవేళలా ప్రజల్లో ఉంటా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎస్సార్ సుజాత రమేష్ కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపిస్తే పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని 27వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఎస్ ఆర్ సుజాత రమేష్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని రాజారాం నగర్ కాలనీలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి తనను గెలిపించాలని కోరారు. వార్డులోని ప్రజలందరూ ఓట్లు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తాను ఇదే వార్డులో ఉంటానని కాబట్టి సమస్యలన్నీ తెలుసు అన్నారు. గత కౌన్సిలర్ పరిష్కరించని సమస్యలను తాను ముందుండి పరిష్కరిస్తానన్నారు. కాలనీలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, మురికి కాల్వలను నిర్మిస్తానన్నారు. ర్యాలీతో వెళ్లి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. కారు గుర్తుకు ఓటు వసి గెలిపిస్తే మీలో ఒకనిగా ఉంటూ అభివృద్ధి పనులు చేస్తానన్నారు.

# అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎస్సిఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ డమానిటరింగ్ కమిటీ సభ్యుడు చిలుక రాజానర్సు

**బెల్లంపల్లి ఫిబ్రవరి 08(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వసతి గృహం అస్వస్థకు గురియైన బాలికలను పరామర్శించిన ఎం హెచ్ డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్డఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు దండోరా ఎంహెచ్ డి నాయకులతో కలిసి ఆదివారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని ఇంటిగ్రేడ్ గ్రేడ్ ప్రభుత్వ వసతి గృహంలో శుక్రవారం రాత్రి 15 మంది విద్యార్థులు అస్వస్థకు గురి అయ్యారని విషయం తెలుసుకొని ప్రభుత్వ హాస్పత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించిన.జిల్లా ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు. ఈ రోజు ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోనీ వారికి ధైర్యాన్ని చెప్పి ప్రభుత్వ హాస్పిటల్ సూపర్మెంట్ రవిని సంబంధిత డాక్టర్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.పిల్లల ఆరోగ్య పరిస్థితిని నిలకడగా ఉందని వారిని 24 గంటలు అబ్జర్వేషన్ ఉండాలని చెప్పారని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ హాస్టల్ లో విద్యార్థులకు మెనూ పద్ధతిలో ఆరోగ్యకరైన బోజన ఇతర సౌకర్యాలు కల్పించాలని అలాగే విద్యార్థులకు విద్యాలయాల్లో నాణ్యమైన






విద్యను అందించాలని అన్నారు.కానీ కొన్ని పాఠశాలలు నామ మాత్రం విద్యను బోధిస్తున్నారన్నారు.అదే కాకుండా ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి పౌష్టిక ఆహారాన్ని అందిస్తుంది అని అన్నారు.కానీ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్టల్ లో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత లేని పరుగులతో కూడిన ఆహారాన్ని అందిస్తుంది అని మండిపడ్డారు.దీనికి పూర్తి బాధ్యత హాస్టల్ వార్డెన్ సుజాతనే అన్నారు. ముందుగా విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ వార్డెన్ సుజాత ను వెంటనే సస్పెండ్ చేయడం,అలాగే సబ్ కలెక్టర్ వికాస్ ఐఏఎస్,జిల్లా సెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గ ప్రసాద్ దగ్గరుండి ఎప్పటికప్పుడు పరిస్థితి పరివేక్షిస్తున్నారని వారినీ అభినదిస్తున్నామన్నారు.ఇలాంటి కలుషిత ఆహారాలతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆ హాస్టల్ వార్డెన్ ను వీధుల నుండి తొలగిస్తూ అమే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పాఠశాలల్లో హాస్టల్ లల్లో పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కుశనపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఇదిగిరాల ప్రసాద్జిల్లా కార్యదర్శి,గద్దల కుమార్ పట్టణ యువ సేన సీనియర్ నాయకులు,దసరపు తిరుపతి,రత్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# మందిపాల్ సర్పంచ్ నాగరాజు యాదవ్‌కు బీసీ మేధావుల సంఘం ఘన సన్మానం



**మహబూబ్ నగర్ .ఫిబ్రవరి 08. (అఖండ భూమి న్యూస్ ) :** గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజల ఆశీస్సులతో మందిపాల్ సర్పంచ్‌గా గెలుపొందిన నాగరాజు యాదవ్‌కు బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభాకర్ నాగరాజు యాదవ్‌కు శాలువా కప్పి, మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్. ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాగరాజు యాదవ్‌పై ఉంచిన విశ్వాసాన్ని ఆయన నిలబెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో జెడ్పిటిసి సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించిన నాగరాజు యాదవ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి ప్రజల ప్రశంసలు పొందిన నాయకుడని కొనియాడారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, సామాజిక ఐక్యత పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తానని నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం సభ్యులు మల్లికార్జున్, బన్సీలాల్ తదితరులు పాల్గొని నాగరాజు యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆలేరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న మద్దతు



**ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు మున్సిపాలిటీ 1వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాకల మౌనిక హరీశ్ గారి గెలుపు కొరకు వార్డులోని క్రిస్టియన్ సోదర సోదరిమణులు డేవిడ్ జ్ఞాన కుమార్ పాస్టర్ గారు, మాజీ కో ఆప్షన్ మెంబర్ బ్యాల రాణి గారు మౌనిక గారి గెలుపుకు సహకరిస్తామని మాజీ డిసిసిబి చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి గారి సమక్షంలో తెలిపారు..

**నాలుగో వార్డ్ అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మిని గెలిపించండి**

**-- సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్**

**నవతెలంగాణ -- ఆలేరు రూరల్**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మిని గెలిపించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్ అన్నారు.ఆదివారం రోజున ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్‌లో సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఏ. ఇక్బాల్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మికి సుత్తి–కొడవలి–నక్షత్రం గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, జూకంటి పౌల్, సుధాగాని సత్య, రాజయ్య, సంఘీ రాజు, పిక్క గణేష్, వడ్డేమాన్ బాలరాజ్, ఘనగాని మల్లేష్, బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, కాసుల నరేష్, మొరిగాడి పుష్ప, స్వరూప, చంద్రకళ, ఘనగాని భాగ్యమ్మ, ఐలి అంజమ్మ, మొరిగాడి మంజుల, అనిత, ఎండి మతిన్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్త



**బెల్లంపల్లి ఫిబ్రవరి 08(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ పురపాలక ఎన్నికల్లో భాగంగా 22వ వార్డ్ స్వతంత్ర అభ్యర్దిగా పీక ఎల్లబాయి వార్డ్ మెంబెర్ గా భరిలో ఉన్నారు.ఈ సందర్బసంగా ఆమె మాట్లాడుతూ... నాకు 22 వార్డ్ కౌన్సిలర్ గా ఒక్క అవకాశం ఇప్పించండి మన 22వార్డును అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.అలాగే మన వార్డులో వృద్ధులకు పెన్షన్ గాని,కాలువలు గాని, కరెంట్ సమస్య గాని,నీటి సమస్య గాని,రేషన్ కార్డు లు గాని,ఎలాంటి సమస్యలు ఉన్నాకూడా నేను మీకు అండగా ఉండి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు.నాకు ఒక్కసారిఅవకాశం ఇస్తే 22వ వార్డ్ ను ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్ది చూపిస్తా అన్నారు.నన్ను ఆదరించి ఎయిర్ కండిషన్ (ఏసీ) గుర్తుమీద మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరుకున్నారు.

# పరిమితికి మించి అతికిలోడుతో బండ రాళ్లు లారీలు మామూలు మత్తులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న దారిలో ప్రభుత్వ అధికారులు

**రౌతులపూడి( అఖండభూమి న్యూస్ ఫిబ్రవరి 8):** రౌతులపూడి మండలం మండలాల్లో నల్లరాయి క్వారీలు కోట్లలో ఆదాయం మండలానికి మొండి చేయి పైడిపాల రాఘవపట్నం మల్లంపేట ములగపూడి పరిధిలో ఉన్నటువంటి ఆయా సర్వే నెంబరు ఏ వన్ లో జరిగిన క్వారీలు క్వారీలలో కోట్ల రూపాయలు దూసుకు తింటున్న పట్టించుకోలేనటువంటి ప్రభుత్వం మితిమీరి 40, నుంచి 50 టన్నుల వరకు బరువైన బండరాళ్లను ఈ గ్రామాల నుంచి వెళ్లినటువంటి వాహనాలకు ఎళ్ళల్లో నివసిస్తున్నటువంటి కుటుంబాలు భయంతో గురవుతున్నారు ఎలా ఉంటే ఈ వాహనాలు రోజు రోజుకి 700 నుంచి 1000 వరకు వెళ్లినటువంటి లారీలను చూచి చూడనట్టు ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అలాగే రోడ్డు భవనాల శాఖ మరియు పొల్యూషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టించుకోన దాఖలు లేవు నిరంతరం ఈ గ్రామాల నుంచి సుమారు 3000 ద్విచక్ర వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. అనంతరం ప్రజలు ఎంతోమంది రౌతులపూడి కి నిరంతరం తిరుగుతూ ఉంటారు అనేక పొల్యూషన్ సమస్యలు వలన రోజురోజుకి వ్యాధులు బారిన పడుతున్నారు అటు ఆర్టీవో చూసి చూడనట్టు వాహనాలను కూడా పరిశీలిస్తున్నట్లు దాఖలాలు లేవు ఈ రవాణాలలో కనీస భద్రత ప్రయాణాల ఉండవు మితిమీరిన డ్రైవర్లు యధార్చిగా లారీలు కొనసాగిస్తున్నారు వెనక వస్తున్న వాహనాలకు కూడా దారి ఇచ్చే






పరిస్థితి లేదని పలువురు ఆరోపిస్తున్నారు రౌతులపూడి మండలం ఈ బండ రాళ్లు వలన అనేకమంది ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కానీ ఆ సంస్థలకు సంబంధించిన యజమానులు అక్కడికక్కడే గ్రామాల్లో సెటిల్మెంట్ చేసి వారికి భరోసా ఇచ్చి తర్వాత గాలికి వదిలేస్తున్నారు అధికారులకు ప్రతినెల మామూలు అందుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇందులో భాగంగానే పలువురు రాజకీయ నాయకులు చూసుకొని రెచ్చిపోతున్నారు ఇది ఎలా ఉంటే ఈ మధ్యకాలంలో విపరీతమైన ఎర్రబట్టి రోజుకి 50 నుంచి 200 లారీల వరకు ఎర్రమట్టిని ఈ గ్రామాల నుంచి వెళుతుంటే ప్రజలు జారిపోవడం నడవాలా లేక గ్రామాలు విడిచి వెళ్లాలా అని ఆలోచనలో ఉన్నారని పలువురు వాపోతున్నారు దీనిపై రెవిన్యూ శాఖ గాని పోలీసు శాఖ గాని పొల్యూషన్ శాఖ గాని మైనింగ్ శాఖ గాని సూచి చూడనట్టు వ్యవహరించే శైలి విరుద్ధంగా ఉందని ఈ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు ఇది ఎలా ఉంటే కోట్లలో దూసుకున్నటువంటి క్వారీ యాజమాన్యం మీడియా వారికి సర్కులేషన్ లేదని తెలియజేసి ఎవ్వరికీ భయపడాలి అవసరం లేదని యాజమాన్యం తెలుపుతుంది వీటిపై ప్రభుత్వం తగిన చర్య స్పందించి వారిపై తగిన చర్య తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు

# రెండు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో, అలాగే ఆలేరు పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు.యాదగిరిగుట్ట పట్టణంలోని 4, 6, 8వ వార్డుల్లో, అలాగే ఆలేరు పట్టణంలోని గౌడ సంఘ భవనం, బస్ స్టాండ్ పరిసరాల్లో, రైల్వే గేటు చౌరస్తా వద్ద భారీ జనసంద్రం మధ్య కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలేరు మరియు యాదగిరిగుట్ట పట్టణాల్లోని మున్సిపల్ వార్డుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలలోకి వెళ్తే ప్రతి ఒక్కరూ ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని అందుకే మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికే



యాదిగిరిగుట్టలో ఒక వార్డు కౌన్సిలర్ ని ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందని, ఆ ఒక్క సీటే కాకుండా అన్ని సీట్లకు సంబంధించిన బి ఆర్ ఎస్ అభ్యర్థులు మాతో టచ్ లో ఉన్నారని బీర్ల ఐలయ్య గారు తెలిపారు.ప్రజలల్లో ప్రభుత్వానికి,మాకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక అనేక రకాల ఆరోపణలు చేస్తున్నారని.. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు మహేందర్ రెడ్డి దొర అహంకారంతో మాట్లాడుతున్నారని మీకు పుట్టగతులు లేవని అన్నారు. మీకు ప్రజల్లో ఆదరణ ఉంటే ఎమ్మెల్యేలు,ఎంపీలు ఎమ్మెల్సీలు ,స్థానిక సంస్థల, ఎన్నికలలో,



ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు రాబోయే రోజులలో మీకు గోరికట్టబోతున్నారని అన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా మా కొడుకు ఐలయ్య మీతోనే మేము అని ఆశీర్వాదం ఇస్తున్నారన్నారు.మీరు బిజెపి తో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని, మేము సేవలు చేసి ప్రజాపాలన అందిస్తూ ప్రజలను ఓట్లను అడుగుతున్నామని అన్నారు. గతంలో మేము ప్రజా ఆశీర్వాదంతో గెలిచిన ఎక్స్ అఫీషియో ఓట్లతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోని ప్రజాస్వామ్యాన్ని కూని చేసారని ఆరోపించారు. మరోసారి బీసీ బిడ్డనైన నాపై అనేకమైన ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు...

# తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులకు ఘన స్వాగతం



హైదరాబాద్ నుండి జనగాం జిల్లాకు ప్రయాణిస్తున్న తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు గారిని, సాయి గూడెం రోడ్డు మార్గంలో కుమ్మరి సంఘం ఆలేరు మండలాధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ గారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు గారికి మండల కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధి, ఐక్యత, భవిష్యత్ కార్యాచరణపై సంక్షిప్తంగా చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, మీడియా విభాగం గంగాధరి శ్రవణ్ కుమార్, ఆలేరు మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్ తదితర సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కుమ్మరి సంఘం బలోపేతానికి ప్రతి స్థాయిలో నాయకులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారిని గెలిపించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



నిరంతరం ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారంకై ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తున్న పోచంపల్లి 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.ఆదివారం పోచంపల్లి పట్టణంలోని 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గారితో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజల ఓట్లు పొందడానికి అనేక వాగ్దానాలు ఇవ్వడం ఓట్లు పొంది గెలిచిన తర్వాత వాటిని అమలు చేసే కాడ మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బిజెపి ఏడాదికి కోటీ ఉద్యోగాలని చెప్పి మాట తప్పిందని, స్వదేశీ జపంతో విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు ఈ దేశాన్ని దోచి పెడుతుంది విమర్శించారు. ప్రజలపై భారాలను మోపుతూ ప్రజల బతుకులను ఆగమాగం చేసిందని అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి చెప్పి అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పేదలకు సంబంధించిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయక మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ ఏమో పదేళ్ల పాలనలో ప్రజల సంక్షేమం, పట్టణాల అభివృద్ధిని మరిచి పాలన చేయడం వల్లనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రజలను మోసం చేస్తున్నా ఈ పార్టీలను ఓడించాలని కోరారు. ప్రజల సమస్యలే తమ ఎజెండగా భావించి నిరంతరం కార్మికుల, కర్షకుల , వ్యవసాయ కూలీల, వృత్తిదారుల, మహిళల, విద్యార్థుల , యువజనుల, సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీని, పార్టీ తరఫున పోటీ చేస్తున్న వడ్డేపల్లి యాదగిరిని ప్రజలు ఆదరించి గెలిపించాలని నర్సింహ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి , కోట రామచంద్రారెడ్డి , సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు , ప్రసాదం విష్ణు , గూడూరు బుచ్చిరెడ్డి , పట్టణ, మండల కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య , పొన్నమోని కృష్ణ , పత్తి బిక్షపతి , నాయకులు పోతగల్ల రామచంద్రం , గుర్ర బాలయ్య , నల్లగారి నర్సింహ, బడుగు రాజన్ బాబు , చందుపట్ల శ్రీను , నల్ల మల్లేష్ , రేపాక నవీన్ , రేపాక మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ మొబైల్ యాప్




ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్): యూరియా బుకింగ్ మొబైల్ యాప్ మీ మొబైల్ నెంబర్ ను ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్ లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులో ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు. యూరియా బుకింగ్ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాదారులు నాన్ పట్టా రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు . మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత మీరు రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలతో బహుళ విడతలుగా విభజించబడతాయి. జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా గ్రాూజూ నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం మీకు ఉంది. మీరు మీ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు. దయచేసి గమనించండి సాగు ట్యాబ్ లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీల్లేదు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుంది ఆ తర్వాత ఉపయోగించకపోతే స్టాక్ ను తిరిగి సిస్టం లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుంది. ఈ ఫర్టిలైజర్ యూరియా యాప్ అనేది మన జిల్లాలో రేపటినుండి అమలు లోకి వస్తుంది. రైతులు గమనించాల్సింది ఏమనగా ఈరోజు నుండి యూరియా కేవలం ఆప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది . భౌతికంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ జరగదు.

# సయ్యద్ బాబా కారు గుర్తుకే మీ ఓటు





యాదగిరిగుట్ట ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్) : మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ మున్సిపాలిటీలోని 11వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సయ్యద్ బాబా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక.



ఆలేరు ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్) : ఆదివారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులు దాదాపు 150 మందికి ఈరోజు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చకపోవడంతో బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్లు తెలిపారు.

# కోనపురి సాంబశివుడికి మాతృవియోగం



దాసి రెడ్డి గూడెం ఫిబ్రవరి 08 (అఖండ భూమి న్యూస్) : దాసిరెడ్డి గూడానికి చెందిన కోనపురి సాంబశివుడు రాములన్న కురుమ గార్ల తల్లి కోనపురి లక్ష్మమ్మ స్వర్గస్తులైనారు. అని తెలుసుకొని దాసిరెడ్డిగూడెంలోని నివాసంలో పార్థివ దేవానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కమిటీ మరియు ఎల్బీనగర్ నియోజకవర్గం కమిటీ కమిటీ సభ్యులు కుటుంబాని పరామర్శించారు.

# కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులకు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు



రాజాపేట (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్) : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రధానాలయంలోని స్వయంభుల దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు.

# అష్టోత్తర శతఘటాభిషేకం దృశ్యం

యాదగిరి శనికి భక్తిశ్రద్ధలతో జన్మ నక్షత్ర వేడుకలు...

ఆలయం లో ఘనంగా అష్టోత్తర శతఘటభిషేకం....





రాజాపేట (యాదగిరిగుట్ట) మార్చి 8 (అఖండ భూమి న్యూస్) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గర్భలయం లో స్వామి అమ్మవార్లకు అష్టోత్తర శతకటాభిషేకంను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా గర్భాలయం లోని ఆలయంలో 108 కలశాలను ఏర్పాటు చేసి వాటిలో సుగంధ ద్రవ్యాలు, ఓష దులు, ఔషధాలు, వనమూలికలు, పండ్ల రసాలు తదితర వాటిని వేసి వాటిలో పసుపు కుంకుమలతో కొబ్బరికాయలను ఏర్పాటు చేశారు. వాటిని ఆగమా శాస్త్రం ప్రకారం ఒక క్రమం పద్ధతిలో ఏర్పాటు చేశారు. వాటికి ఎదురుగా ఒక ప్రధాన కలశాన్ని ఏర్పాటు చేశారు.వాటికి వేద మంత్రాలతో లతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కు 108 కళాశాల జలతీర్థంతో ఆలయ అర్చకులు,పేద పండితులు, రుత్విక్కులు, చదివే వేదమం త్రాలు అయినా పంచ సూక్తా లు,పంచోపనిషత్తులు, దశ శాంతులు తదితర వేదమం త్రాలతో సుమారు మూడు గంటల పాటు స్వామి అమ్మ వార్లకు అభిషేకం నిర్వహిం చారు.అనంతరం ఆలయ ప్రధానర్చకులు కాండూరి వెంకటాచార్యులు ప్రధాన కలశంతో ఆలయం చుట్టూ మూడుమార్లు ప్రదక్షిణం గావించి ప్రధాన కలశంతో స్వామికి అభిషేకం గావిం చారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ధరింపజేసి వివిధ రకాల పుష్ప మాలికల తో శోభాయ మానంగా అలంకారం చేసి అష్టోత్తర నామాలతో ప్రత్యేక పూజలను కావించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం చైర్మన్ నరసింహ మూర్తి, ఏవో భవాని శంకర్,డిఇఓ దోర్బల భాస్కర శర్మ, అధికారులు అధికారులు చంద్రమౌళి ,సురేందర్ రెడ్డి, రఘు, సీతయ్య ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటా చార్యులు సురేంద్ర ఆచార్యులు, మాధవాచార్యులు, శ్రీనాథ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా ధర్మ దర్శనంలోని భక్తులు తాగునీటికీ ఇబ్బంది పడ్డారు.

# ఎన్నికల ఇంచార్జి సత్యం గౌడ్ తో కలిసి ప్రచారం చేస్తున్న రాజపేట కాంగ్రెస్ నాయకులు

ఎన్నికల ఇన్చార్జి సత్యం గౌడ్ తో కలిసి విస్తృత ప్రచారం



బొమ్మలరామారం (యాదగిరిగుట్ట ) ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్) : ఎన్నికల ప్రచారం గడువు ఒక్కరోజు మాత్రమే ఉండడంతో యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల ప్రచారం మరింత జోరందుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి సత్యం గౌడ్ తనదైన శైలిలో ప్రచారం ప్రతి వార్డులో కొనసాగిస్తున్నారు. పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకుని పూర్తి 12 వార్డులను కాంగ్రెస్ ఖాతాలో వేసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఒక వార్డు ఏకగ్రీవం కాగా మిగతా 11 వార్డులపై కన్నేసిన ఎన్నికల ఇన్చార్జి సత్యం గౌడ్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నువ్వు ఎప్పటికప్పుడు పరిస్థితులను వివరిస్తున్నారు. ఈతరం మండలాల నుంచి ముఖ్యంగా రాజపేట మండలం నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రచారాన్ని సత్యం గౌడ్ కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను, ప్రభుత్వ ఐలయ్య మంజూరి చేసుకున్న ప్రత్యేక నిధులను వివరిస్తూ కావలసిన పనులను ప్రజల ద్వారా అడిగి తెలుసుకుంటున్నారు. అభివృద్ధి చేసే వారిని అధికారంలో ఉన్న వారికి ఓటేస్తే యాదగిరిగుట్ట కు ప్రత్యేక నిధులు వస్తాయని సత్య గౌడ్ చెప్పారు రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, పుట్టగూడెం సర్పంచ్ రాంజీ నాయక్, కొండ్రెడ్డి చెరువు సర్పంచ్ నరేష్, రాసూరి నర్సయ్య, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రావుల హరిబాబు గౌడ్, కిషన్, శ్రీనివాస్ రెడ్డి, పాండవుల బసవరాజ్ గౌడ్, నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, తదితరులున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని వారు చెప్పారు

# భక్తి పారవశ్యం లో భక్తుల గిరి ప్రదక్షిణ





రాజాపేట (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరించుకొని ఆదివారం యాదగిరి కొండ చుట్టూ భక్తులు గిరి ప్రదక్షిణం గావించారు. ఈ సందర్భంగా ఆలయ వైకుంఠ ద్వారం నుంచి దాదాపు 8 కిలోమీ టర్లు చేసుకుంటూ కొండ చుట్టూ తిరిగి మళ్లీ వైకుంఠ ద్వారం నుండి ఆలయం కొండపైకి చేరుకొని స్వామివారి దర్శించుకో వడంతో ఈ ప్రదక్షిణ పూర్తవుతుందని భక్తులు తెలిపారు. గిరి ప్రదక్షణలో భక్తులు సుమారు 3000 మంది వరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఈ గిరిప్రదక్షిణలో పాల్గొని కొండ చుట్టూ తిరిగి స్వామివారి అనుగ్రహాన్ని పొందు తున్నారు. ఈ గిరిప్రదక్షిణం లో పాల్గొన్న భక్తులు తమ అనుభవాలను పంచుకుంటూ మాకు అరుణాచలంలోని వరాహ నరసింహస్వామి కొండ చుట్టూ తిరిగిన అనుభూతి కలుగుతుందని భక్తులు తెలిపారు. ఈ గిరిప్రదక్షిణలో దేవస్థానం ఈవోతోపాటు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట కొండంత భక్తజనం





రాజాపేట (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం, అందులోను ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది. ఆలయపరిసరాలు,క్యూలైన్లు, గర్భాలయం,పుష్కరిణి, కొండా కింద తులసికాటేజీ తది తర పరిసర ప్రాంతాలన్నీ కూడా భక్తులతో నిండి పోయా యి. ఎక్కడ చూసిన భక్తుల రద్దీ కనిపించింది. వసతి గదులు నిండిపోవ డంతో భక్తులు చెట్ల కింద సేద తీరారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయాన్నుంచి క్యూలైన్లలో నిలుచున్నారు. ప్రత్యేక దర్శనం క్యూలైన్లలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి నిలు చున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి అమ్మవార్లను సుమారు 30వేలకు పైగా మంది భక్తులు దర్శించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.అలాగే ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు ఉదయం నుంచి స్వామివారి పుష్కరిలో పుణ్య స్థానాలను ఆచరించి గర్భాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహిం చారు.

# 4వ వార్డు అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మిని గెలిపించండి

సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్



ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్) : నవతెలంగాణ -- ఆలేరు రూరల్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మిని గెలిపించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్ అన్నారు. ఆదివారం రోజున ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్‌లో సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఏ. ఇక్బాల్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మికి సుత్తి–కొడవలి–నక్షత్రం గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, జూకంటి పౌల్, సుధాగాని సత్య, రాజయ్య, సంఘీ రాజు, పిక్క గణేష్, వడ్డేమాన్ బాలరాజ్, ఘనగాని మల్లేష్, బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, కాసుల నరేష్, మొరిగాడి పుష్ప, స్వరూప, చంద్రకళ, ఘనగాని భాగ్యమ్మ, ఐలి అంజమ్మ, మొరిగాడి మంజుల, అనిత, ఎండి మతిన్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పోపు పెడితే..



రమాయణం

మా ఊర్లో వంట అయ్యగార్ల ఇళ్లు పెద్దగా లేవు. ఉన్న ఒకటి రెండు ఇళ్లల్లో మగవాళ్లు చదువుకొని ఉద్యోగాలు చేసేవాళ్లు లేదా వైష్ణవ ఆలయాల్లో పూజారులుగా ఉండేవాళ్లు. వాళ్లకు వ్యవసాయ భూములూ, మంచి ఇళ్లూ ఉండడంతో బయటివాళ్ల కోసం వంటలు చేయాల్సిన అవసరం ఉండేది కాదు. బమ్మెరలో ఎప్పుడూ వంటకూ, టిఫిన్లు చేయడానికి కూడా అయ్యగార్లు ఉండేవారు. ఆడవాళ్లకు పెద్దగా పని ఉండేది కాదు.నానమ్మ వాళ్ల ఊరు కూనూరులో అయిదారు అయ్యగార్ల ఇళ్లు ఉండేవి. అయ్యగార్లంటే మరెవరో కారు, తమిళనాడులో అయ్యంగార్లనే ఇక్కడలా అంటారని అమ్మ చెప్పింది.

రామానుజాచార్య ప్రభావం వల్ల వైష్ణవం వ్యాపించి శ్రీరంగం, తిరుమల, భద్రాచలం, యాదగిరి గుట్ట లాంటి వైష్ణవ క్షేత్రాల్లో రామానుజ సంప్రదాయంలోనే ఆరాధనలు, పర్వదినాలు జరిపేవారు. ఈ అయ్యగార్లలో కొందరు పూజారులుగా, మరి కొంతమంది వంటలవాళ్లుగా ఉండేవారు. వీళ్లలో చాలా మంది కనీసం రోజూ తిండి దొరకడమే కష్టంగా గడిపేవాళ్లు. పేరుకే గొప్ప కులం కానీ .. చాలామందికి లాగానే వాళ్లకు ఎలాంటి ఆదాయమూ లేకపోయేది. గూనపెంకుల పాత ఇళ్లు, ఎవరైనా వడ్లో, బియ్యమో ఇస్తే వాటికి జతగా పెరట్లో కాసిన ఆకుకూరలో, పాదులకు కాసిన కాయగూరలో వండుకుని తినేవారు. మా నాయనమ్మకు వంట చేయడం అంటే ఇష్టం ఉండేది కాదు. మిగతా పనులు ఎన్నైనా చేసేది గానీ వంటంటే చికాకు. 'రోజూ ఎవరన్న ఒండితే.. వాండ్ల కాళ్లు కడిగి నెత్తిల చల్లుకుంట' అనేది. అయితే.. ఆమెకు ఎప్పుడూ వంటకు ఓ అయ్యగారో, అమ్మగారో ఉండేవాళ్లు. ఎప్పుడైనా వాళ్ళల్లో ఎవరు లేకపోయినా ఆమె తెగ చిరాకుపడిపోయేది. అయ్యగార్ల కుటుంబాల్లో అండమ్మ గారు, భట్టర్ లక్ష్మయ్య గార్లది ఒక కుటుంబం. అండమ్మగారు రెండు మూడు రోజులకోసారి పొద్దున్నే ఇంటికి వచ్చి నాయనమ్మ దగ్గర చాయ్ తాగి, ఊరి మీద ముచ్చట్లన్నీ చెప్పేది. చూస్తూ ఉండగానే పదకొండు అయ్యేది. అప్పుడు అండమ్మగారు

'బియ్యం ఎక్కడున్నయి దొరసానీ! ఎసరు గిన్నె ఎక్కడున్నది?! కూరగాయలు ఎక్కడున్నయి?! ఏం ఒండాలే?!' అని అడిగేది. మా నాయనమ్మ లోపల్లోపల ఎగిరి గంతేసినా, 'ఏహె! ఎందుకు తియ్యమ్మ , నేను ఒండుకుంట' అనేది. 'అయ్యో , గదేందమ్మా ! నేను ఉండంగ మీరు ఒండుకునుడు ఏంది?! ఏందో మాట్లాడుకుంటు ఉంటె పదకొండాయె. ఇంత ఒండి మీకింత పెద్త' అనేది. మా నాయనమ్మకు కావాల్సింది కూడా అదే! సాయంత్రం దాకా ఉండి అప్పుడు కూడా చాయ్ తాగి 'గిన్ని పెసళ్లు పెట్టరాదమ్మా %ొ% పండినట్టున్నయి గద! గా ఆనిగెపు కాయ ఒకటిస్తె ఒండుకుంటం' అని ఎన్నో నిత్యావసర వస్తువుల్ని పట్టుకుపోయేది. నాయనమ్మ కూడా 'పాపం, ఏదో అడుగుతున్నది. ఇస్తె ఏం బాయె' అంటూ తాతయ్యకు తెలియకుండా ఇంట్లో ఉన్న ధాన్యమో, కూరగాయలో, ఏవైనా వస్తువులో ఇస్తూ ఉండేది. ఆ విధంగా నెలలో సగం రోజులు అండమ్మ గారు రావడం, వంటలు చేయడం జరిగేది. ఆ తరువాత కొన్నాళ్లకు అండమ్మ గారు, ఆమె భర్త మా ఊరి మీదుగా ఏదో ఊరికి వెళ్తూనో, వస్తూనో మా ఇంటికి వచ్చేవాళ్ళు. అలా వచ్చినవాళ్లు వారం, పది రోజులు ఉండటం ఒక్కోసారి నెలకు పైగా ఉండటం మాకు అలవాటయిపోయింది. ఒక్కోసారి లక్ష్మయ్య గారూ, మరోసారి అండమ్మ గారూ ఒక్కరే వచ్చేవారు. అయితే ఇద్దరూ వచ్చినప్పుడే ఉండేది అసలు కథ. వాళ్లిద్దరికీ క్షణం పడేది కాదు. ఏదో చిన్న విషయం మీద మొదలై ఒకళ్లనొకళ్లు తిట్టుకునేవాళ్లు.'మీ ఇంట్లనే గింత, మీ వంశమే గింత! గయ్యాళి కొంపనించి పిల్ల ఒద్దన్నా మా ఓండ్లు ఇనలే!' అనేవాడాయన. 'ఆఁ నీకెవ్వడో పిల్లనిచ్చిన్రు! ఏండ్లు ఒచ్చి ముదిరిపోతె మీ నాయనమ్మ మా ఓండ్లను బతిలాడితె ఏదో పోనియ్యని ఇచ్చిన్రు. నాకంటె ఏడేండ్లు పెద్ద, కోతి మూతి మొకపోనికి ఎవరిద్దురు?! నా కుతికె కోసిన్రు!' అని ఆవిడ మొదలుపెట్టేది. 'నీ బొంద! మీ నాయినకు ఆడి సంతానం, పెండ్లిండ్లు జెయ్యలేక తిప్పలబడుతుంటె ఏదో మర్యాద, పెద్ద మనిషి,

# విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన రఘునాథపురం విద్యార్థులు

విజ్ఞాన విహారయాత్రకు రఘునాథపురం విద్యార్థులు



రాజాపేట ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్) : ,రాజాపేట మండలంలోని రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు హైదరాబాద్ వెళ్లారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ(ఆర్ట్స్ కాలేజ్), చార్మినార్, మక్కా మసీదు, నెహ్రూ జూలాజికల్ పార్క్, బిర్లా ప్లానెటోరియం, ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయా ప్రదేశాల యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థుల యొక్క జ్ఞానాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవిత, ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఎలగందుల వెంకటేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్, సిఆర్పి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీమన్నారాయణ భక్త బృందం చే సామూహిక పారాయణం



రాజాపేట ఫిబ్రవరి 8 (అఖండ భూమి న్యూస్) : రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందం చే సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమం జరిగింది. శ్రీ లలితా సహస్ర పారాయణం శ్రీ విష్ణు సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలు జరిగాయి అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, రంగ లక్ష్మి, రావి నాగమణి, భోగ లతా, బిర్రు భాగ్యలక్ష్మి, బెజుగం స్వప్న, ఉప్పల స్వప్న, రేపాక వైష్ణవి, పెంట రజిత తదితరులున్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559